THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

E.I.I. 1926 102056 — అనారకలి: ఎస్. సత్యనారాయణ ఎం. ఏ. — Regd. No. H. 92

సంపుటి: 19 సంచిక: 46 ** హైద్రాబాద్, ఆదివారం 20-2-1966 ** 6 పేజీలు 10 పైసలు

11 లక్షలు అదాయం పన్ను బాకీ ఉన్న వ్యాపారి

హైదరాబాద్, ఫిబ్రవరి 19

పదకొండు లక్షల రూపాయల ఆదాయము పన్ను బకాయిలు కట్టనందుకు సరూర్‌నగర్‌లోని ప్రముఖ మేర్-స్టార్ లోకర్ శ్రీకపూర్ చంద్ శ్రీమల్‌ను ఫిబ్రవరి 17న అరెస్టుచేసి సివిల్ జైలులో ఉంచారు. ఆయన హైకోర్టులో పెట్టుకున్న రిట్ తోసివుచ్చబడింది. దానిపై అపీలుకూడా తోసివేయబడింది. హిందూ అవిభక్త కుటుంబములో ఒక్కనినే విర్భావించే వీలులేదంటూ ఆయన విడిగా పెట్టుకున్న మరో రిట్‌కూడా తోసివుచ్చబడి చివరకు శ్రీకపూర్ చంద్ శ్రీమల్ జైలులో ఉండవలసి వచ్చింది.

వివాహములకొరకు

బనారస్ మరియు పూలతో నిండిన చీరలకై

సంప్రదించండి:

ఆర్. ఆర్. గోపాల్

పత్తర్ గట్టి, - ఫోన్: 41854 - హైదరాబాద్

SABA

మళ్లీ ఏప్రిల్‌లో నారాష్ట్ర శాంతి సమాలోచనలు

ఇండియాను ఆదుకోడానికి 16 దేశాల సంసిద్ధత

సువిశాలమైన ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు

విత్తనపు ఉత్పత్తికి పర్వరత దలచినట్లు కేంద్ర ఆహారమంత్రి ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 19

విత్తనాలఉత్పత్తికి ప్రభుత్వ యాజమాన్యంలో పెద్ద పెద్ద వ్యవసాయ క్షేత్రాలు నాల్గవ ప్రణాళికా కాలములో పర్వరచబడతాయని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇచ్చట ప్రకటించారు.

పత్రికల వారితో ముచ్చటిస్తూ రాష్ట్రానికొక్కటి చొప్పున అట్టి క్షేత్రాలను ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు.

నాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరములో 5వేలు-10వేల ఎకరాల పరిమాణముగల క్షేత్రాలను ఐదింటిని పర్వరచుతామని అన్నారు.

ఆహార లోటుల సమస్యను విచారించుటకు నిపుణుల కమిటీ నియామకానికి అంగీకరించినదని, ఈకమిటీ ఆఖరుకు తమ నివేదికను సమర్పిస్తుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రేషనింగ్ అమలు జరుపుతున్న రాష్ట్రాలు, ఆహారధాన్యాల సప్లయికి కేంద్రంపై ఆధారపడుతున్న విషయాన్ని పత్రికా ప్రతినిధులు మంత్రి దృష్టికితేగా, గోధుమల వరకైతే సప్లయి చేయగలమని నియ్యం విషయమే కష్టమని అన్నారు. ఈసంవత్సరపు నియ్యపు ఉత్పత్తి 70-80 లక్షల టన్నులు తగ్గుతుందని కూడా మంత్రి చెప్పారు.

చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టిన అన్ని ప్రదేశాలలోనూ పదిహేనుల రేషన్ ఇస్తారని, ఇందులో ఏడుపౌన్సులు మాత్రమే నియ్యమని అన్నారు. ఈవరిమాణంలో నియ్యం ఇవ్వటం మైసూరులో విజయవాడనీ. పెంటనే హెక్టారు మెంటు మొదలు పెట్టి నియ్యాన్ని సేకరించాలని మంత్రి సూచించారు. రేషన్‌లో నియ్యపు పరిమాణంలో ఎంతవుండేది ఇవ్వడి అంతనాలు తయారు చేస్తున్నామని అన్నారు.

తుంగభద్ర ప్రాంతంలో సంకర జాతి మొక్కజొన్నపై ప్రాంతి ప్రారంభోత్సవం జరిపి శ్రీ సుబ్రహ్మణ్యం ఇచ్చటికి వచ్చారు. తుంగభద్ర లోయలో అధికోత్పత్తికి అపారావకాశాలున్నాయని మంత్రి చెప్పారు

మద్రాసులో 7 వేల టన్నుల అమెరికన్ గోధుమచేరిక

మద్రాసు, ఫిబ్రవరి 19

మద్రాసు రేవుకు చేరునట్లు పంపబడిన 7 వేల టన్నుల అమెరికన్ గోధుమను ఈఉదయము అవహార్ డాక్స్‌లో జరిగిన ఉత్సవములో అమెరికన్ కాన్సుల్ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలానికి లాంఛన ప్రాయముగా అందజేశాడు.

ఈ7వేల టన్నుల గోధుమను తెచ్చిన ఎస్-ఎస్- సార్లాండియా నౌకలో కలకత్తా రేవులో దింపవలసిన మరో 8 వేల టన్నుల గోధుమకూడా ఉంది.

మొత్తము 90నౌకలలో అమెరికా నుండి గోధుమ పంపబడుతున్నది. తూర్పు తీరములో రేవుకు వచ్చిన తొలినౌక ఈ సార్లాండియాయే

బ్లాకుమార్కెటులో మార్పిన్ ఇంజక్షన్ అమ్మిన వ్యాపారి అరెస్టు

రాజమండ్రి, ఫిబ్రవరి 19

బ్లాక్‌మార్కెట్‌లో నాలు యాంప్యూల్సు మార్పినే ఇంజక్షన్ అమ్మినందుకు స్థానికమందుల వ్యాపారి శ్రీ శారుమూరి చిన్నయ్య అనువ్యక్తి సబధవారంనాడు అరెస్టుచేశారు- ఆయనను 17వ తేదీన జుడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు రెండుమీద విడుదలచేశారు-

16 దేశాల సంసిద్ధత

ప్రపంచాహార సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సేన్ ఉత్సాహం

కలకత్తా, ఫిబ్రవరి 19

కామన్ వెల్త్ రాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉధాంటు కలిసి భారత దేశంలో కాటకపరిస్థితిని అదుపులోనికి దీగా ప్రపంచదేశాలన్నిటికి కామించిన విజ్ఞప్తికి ఫలితం చాలా ప్రోత్సాహకరముగా ఉన్నదని ప్రపంచాహారసంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి-ఆర్-సేన్ ఇక్కడ అన్నారు-

డా॥ సేన్, ఉధాంట్‌లు ఫిబ్రవరి 11న ప్రపంచ రాజధానులన్నింటికీ విజ్ఞప్తి చేసి ఉన్నారు-

ఆర్థికసహాయం, గాంటు, ఋణాలరూపంలోగా, ఆహారధాన్యాలు ఫ్రీగా ఇవ్వరూపంలోను భారతదేశ ఆహార పరిస్థితి తీర్చడానికి ఈవరకే అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, ఇరాన్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, న్యూజిలాండ్, స్పెయిన్, బ్రిటన్, పశ్చిమజర్మనీ యుగోస్లావియాదేశాలు తమ సంసిద్ధతను వెల్లడించాయని డా॥ సేన్ దేశ తెలియజరిచారు- ఈదేశాలుఅందజేయవలిసిన సహాయంలో కొంత అప్పుడే భారత దేశానికి పంపబడుతున్నది కూడా.

ఇంకా కొన్ని దేశాలు పరిధనుయిన సహాయం అందజేయాల్సిఉంది అలా చిస్తున్నాయనీ అన్నిదేశాల సమీకృత కృషిద్వారా భారతదేశానికి ఈఆహార క్లిష్టత నెదుర్కొనేందుకు గణనీయ మయిన సహాయమే అందగలదనీడా సేన్ అన్నారు-

ప్రభుత్వాలను దేశాగ ఆయాదేశాల ప్రయివేటుసంస్థలనుండి కూడా సహాయకృషి సాగుతున్నది-

డా॥ బి-ఆర్-సేన్, వర్సేవారు శాంతికి ఆపాన్ వెళ్తారు- అక్కడ వారం దినాలుండి కలకత్తామీదుగా రోమ్ వెళ్తారు-

మాస్కో విమానాశ్రయంలో విమాన ప్రమాదం

ఎనిమిదిమంది మరణించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 19

మాస్కోలోని షెర్మెటోవ్ విమానాశ్రయంలో జరిగిన విమాన ప్రమాదములో ఎనిమిదిమంది మరణించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇంతకుపూర్వం వెలువడిన అనధికార సమాచారాన్నిబట్టి చనిపోయిన వారిసంఖ్య 85-50వరకూ ఉండవచ్చని భావించబడింది.

విమానంలో ఉన్న విదేశీయులెవ్వరూ మరణించలేదని టాస్ ప్రకటించింది

బ్రిటిష్ వెళుతున్న ఈవిమానం షెర్మెటోవ్ విమానాశ్రయంనుండి బయలుదేరిన వెంటనే మంచు తుఫానులో చిక్కుకొని కూలిపోయింది ఈ విమానంలో ఉన్నది ఇద్దరే విదేశీయులనీ, వారిరువురూ గ్రీసుకు చెందిన వారనీ, పరోస్లోట్ సంస్థ ప్రకటించింది.

విమానం బయలుదేరే సమయం వాతావరణస్థితి బాగు లేక పోవటం చేత ఈప్రమాదం జరిగినట్లు సోవియట్ విమానయాన మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ప్రమాదానికి లోనయిన విమానం టి-యు- 114-పొరయానానికి ఇరువు ప్రపంచంలో ఉపయోగంలో ఉన్న విమానాలన్నిటికంటె పెద్దది.

ఈతరహా విమాన ప్రమాదానికి లోనుగావటం ఇదే ప్రథమం, ఈరకం విమానాలను రష్యా గతపదు సంవత్సరాలుగా నడుపుతున్నది.

విధ్వంస చర్యల నిరోధానికి ఆర్గురితో పరిశీలక బృందం

నాగాప్రతినిధులతో భారత ప్రధాని చర్చలు

సమస్యా పరిష్కారానికి, సూతనమార్గాన్వేషణకు ఉభయపక్షాల అంగీకారం

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 19

రెండు పక్షాలకూ సంతృప్తికరంగా రెండు దినాలపాటు భారత ప్రధాని శ్రీమతి ఇందిరకు రహస్య నాగ విప్లవ ప్రతినిధి వర్గానికి మధ్య జరిగిన సంప్రదింపులు నేడు ముగిశాయి- ఏప్రిల్ రెండో వారములో ఢిల్లీలో మళ్లీసారి ఈ సంప్రదింపులు సాగించేట్లు నేడునిర్ణయించబడింది.

నాగారాష్ట్రంలో విధ్వంస సంఘటనలు నిరోధించడానికి ఒకపరిశీలకబృందాన్ని ఏర్పాటుచేసే విషయమైనాడా నేడు నిర్ణయమయింది.

ఈ పరిశీలక బృందంలో భారత ప్రభుత్వ ప్రతినిధులు ఇద్దరు, రహస్య నాగ విప్లవ ప్రతినిధులు ఇద్దరు, కాంతి బృందం సభ్యులు మిస్ మజోరీ సైక్స్ డా॥ ఆరాంలు సభ్యులుగా వుంటారు భారత ప్రభుత్వం, నాగ నాయకులు కూడా తమతమవారికి సంఘటనల నిరోధానికై ఆదే విస్తారని అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహా చెప్పారు.

జైల్లోఉన్న నాగవిద్రోహులిన్ని విడుదల చేయడానికి కూడా భారత ప్రభుత్వం అంగీకరించినట్లు శ్రీ చాలిహా సూచించారు. ప్రస్తుతం వందలాది నాగ విద్రోహులు జైళ్ళలో ఉన్నారట.

నాగాలాండ్ శాంతి సమ సభ్యుల సమక్షంలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అజ్ఞాతనాగా ప్రతినిధులను కలుసుకొన్నారు. సంప్రదింపులు సుహృద్భావ వాతావరణములో జరిగాయి-

నాగా సమస్యా పరిష్కారానికి నూతన మార్గాలను అన్వేషించాలని భారత ప్రధాని చెప్పినట్లూ దానిని నాగాప్రతినిధులు అంగీకరించినట్లు తెలియవచ్చింది.

నాగా ప్రతినిధివర్గములో నలుగురు సభ్యులున్నారు. సంప్రదింపులు నేడు కూడా కొనసాగనున్నట్లు ప్రకటించబడింది.

కాబ్బుల విమాన కట్టుదిట్టంగా అమలు జరుపుటకూ, ఎట్టి అవాంఛనీయ సంఘటనలూ జరుగకుండా ఉభయపక్షాలవారూ ప్రయత్నించుటకూ అంగీకరించారు.

నాగాకొండలనుండదలచేస్తే సంప్రదింపుల వాతావరణం మెరుగౌతుందన్న అభిప్రాయాన్ని నాగాలాండ్ శాంతిసంఘంవారు వ్యక్తపరచారు.

నిన్నటి సంప్రదింపులతరాతనాగా ప్రతినిధివర్గమూ, నాగాలాండ్ శాంతి సంఘమూ విడివిడిగా ప్రత్యేక ప్రకటనలు చేశాయి. సంప్రదింపులుసుహృద్భావ వాతావరణములో జరిగినట్లు రెండు ప్రకటనలలోనూ పేర్కొనబడింది-

సమావేశ ప్రారంభములో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి పి చాలిహా నాగా ప్రతినిధులకు ప్రధానికి పరిచయము చేశారు ఈ సమావేశానికి ఆశాజనకవాతావరణమున్నదని వీరు అన్నారు.

నాగా ప్రతినిధివర్గ నాయకులు తమ ప్రకటనలో నాగాజాతివారు వెనుకబడినవారిని, పాతికే నాళనం చేసే ప్రయత్నం జరిగిందనిఅన్నారు.

ప్రధాని చేసిన ప్రకటనలో యీ నాగా నాయకుని ప్రకటన ఖండించబడింది- నాగా జాతిని నాశనము చేసే ప్రయత్నమే ఇంతవరకూ జరుగలేదని ప్రధాని స్పష్టం చేశారు.

టివోలీ టాకీసు మేనేజర్ మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 19

టివోలీ టాకీసు జనరల్ మేనేజరు, హైదరాబాద్ బులిటిన్ మేనేజరునగు శ్రీ దుర్గాప్రసాద్ అవస్థి (61) ఈ సాయంత్రం మరణించారు రేపు ఉదయము 9 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయి.

చైనా వైమానిక శక్తి

టోయో, ఫిబ్రవరి 19

జపాన్ ప్రభుత్వం అంచనాల ప్రకార కమ్యూనిస్టు చైనాకు రష్యాలో తయారయిన ఇల్యూషిన్-28 మీడియం బాంబర్లు 800 ఉన్నాయనీ వాటిలో అణ్వస్త్రాలు చేరవేయ సమర్థమనీ తెలుపబడుతున్నది. మధ్యతరహా క్షిపణుల్ని కూడా కొన్నేళ్లలో చైనా తయారు చేయగలదని జపాన్ విదేశాంగమంత్రి జపాన్ పార్లమెంట్‌లో నేడుచెప్పారు.

ఇంఫాల్‌లో డకోటా విమానానికి ప్రమాదం

ఇంఫాల్, ఫిబ్రవరి 19

ఇంఫాల్ లోని తులిహాల్ విమానాశ్రయములో నేటి ఉదయము ఒక డకోటా విమానము ప్రమాదానికి లోనైనది. విమానములోని ముగ్గురు సిబ్బంది వ్యక్తులు 27 మంది ప్రయాణీకులు గాయపడకుండా తప్పించుకొని బయట పడ్డారని అధికార రీత్యా తెలియవచ్చింది.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఈడకోటా విమానం దిగుతుండగా ఈ ప్రమాదము జరిగి విమానము పోర్టు పొపెల్లర్ దూరముగా విరగబడి ధ్వంసమై పోయింది.

ఈప్రమాదము విషయమైనధైర్యాన్ని ఇరవదానికి ఐ. ఎ. సి చీఫ్ ఇంజనీర్, చీఫ్ పైలట్ ఇతర అధికార్లు వెంటనే విమానములో ఇంఫాల్‌కు బయలుదేరి వెళ్ళారు.

వెదురుపొరి గూడెంలో గొడ్డలితో నలుగురి హత్య

హైదరాబాద్, ఫిబ్రవరి 19

సూర్యాపేట తాలూకాకుదగ్గరలో ఉన్న వెదురుపొరి గూడెంలో గత రాత్రి ఒక కుటుంబములోని నలుగురు సభ్యుల్ని ఎవరో గొడ్డలితో హత్య చేశారు.

శ్రీరంగారెడ్డి అనే ఒక ధనిక వ్యక్తి కుటుంబానికి చెందిన ఈ నలుగురిలో 5 మాసాల శిశువు, 4 సంవత్సరముల కుమారుడు, విధవ సోదరి, ఆయన భార్య ఉన్నారు. గత రాత్రి శ్రీరంగారెడ్డిసూర్యాపేటలో రెండో ఆట సినిమాచూసి ఇంటికి తిరిగి రాగానే ఈఘోరమైన దృశ్యాన్ని చూశారు ఇంట్లోని నగలు, డబ్బు వగైరా కాజేసి వైనలుగురిని గొడ్డలితో చంపి వేశారు. గొడ్డలి శవాల పక్కనే పడి ఉంది.

ప్రస్తుతము పోలీసు పరిశోధన చురుకుగా కొనసాగుతున్నది.

పంజాబు నాయకత్వములో మార్పు మాటే లేదు

కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

పంజాబ్ నాయకత్వంలో మార్పు మాటేలేదని వేరొక్కడ విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అన్నారు. రాష్ట్ర నాయకత్వంలో మార్పునకోరియా పంజాబు నాయకులు కొందరు కాంగ్రెసు అధ్యక్షుని కలిశారా అని విలేఖరులు నేడు ప్రశ్నించారు.

నేడుదినమంతా పలువురు పంజాబ్ కాంగ్రెసు వాదులు, పార్లమెంటు సభ్యుల సంజీవనుబాకమిటీ అధ్యక్షుడు లోకసభా స్పీకర్ అగు సర్దార్ హుకుంసింగ్ కాంగ్రెసు అధ్యక్షుని కలిసి పంజాబీసుబాను గురించి చర్చించారు.

పంజాబీసుబా సమస్యను పరిశీలించి కార్యవర్గానికి నివేదించాల్సిందిగా కాంగ్రెసు అధ్యక్షుని, శ్రీ జి. ఎల్, నందాను, శ్రీ యు. ఎస్. ధేబర్‌ను కాంగ్రెసు కార్యవర్గం నియమించింది-

కాశ్మీరుపై మన అధికారానికి తాష్కెంటు ఒప్పందం విరుద్ధం కాదు

అలహాబాదు సభలో కేంద్రన్యాయశాఖామంత్రి వివరణ

అలహాబాదు, ఫిబ్రవరి 19

కాస్మోపాలిటన్ ఒప్పందానుసారంమనం కార్గిల్, పోలీసీర్ కనుమ ప్రాంతాలనుండి సైన్యాలను ఉపసంహరించటం వల్ల, మనకు న్యాయశాస్త్ర రీత్యా కాశ్మీరుమీద గల హక్కులకు భంగము కలుగదని కేంద్రప్రభుత్వ న్యాయశాఖ మంత్రి శ్రీ జి. యస్. పాఠక్ చెప్పారు.

జిల్లా, నగర కాంగ్రెసులు తమ గౌరవార్థం జరిపిన సన్మానసభలో ప్రసంగిస్తూ, కార్గిల్ పోలీసీర్ కనుమ ప్రాంతాలనుండి సైన్యాలను ఉపసంహరించటంవల్ల కాశ్మీరుపై మనకుగల హక్కులకు భంగం కలుగుతుందని చెప్పటం కాస్మోపాలిటన్ ప్రకటనకు అపార్థాలు కల్పించటమేనని పాఠక్ అన్నారు. భారత భూభాగాన్ని పాకిస్తాన్‌కు దాఖలుపరచి వారనటానికి తగిన ఒక్కమాటకూడా కాస్మోపాలిటన్ ఒప్పందంలో లేదని వీరు స్పష్టం చేశారు. కాశ్మీరు భారతదేశాంతర్భాగమేనని ప్రకటించారు

బస్ డిపోలో దొంగ బంగారం పట్టుబడి

హైదరాబాదు, ఫిబ్రవరి 19

60 తులాల విదేశీబంగారపు కడ్డీలు పదింటిని గత సాయంత్రం సిటీ బస్ డిపోలో ఒక ప్రయాణీకునివద్ద కస్టమ్స్ అధికారులుపట్టుకున్నారు. ఈ బంగారు విలువ 8 వేల రూపాయలుంటుందని అంచనా వేశారు.

ఆ ప్రయాణీకుడు ఖమ్మం వెళ్లాల్సి ఉంది అతడు బంగారపుకడ్డీల్ని నగరంలోనే కొన్నాడట. దర్యాప్తు సాగుతున్నది, ప్రయాణీకుని నిర్బంధించారు-

మార్పిలో యుగోస్లావియా ప్రధాని అధికార పర్యటన

జరుగనున్నట్లు భారత ప్రభుత్వ అధికార ప్రకటన

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 19

యుగోస్లావియా ప్రధాన మంత్రి స్లాలోలిక్ భారత ప్రధాని ఆహ్వానమునై మార్పిలో భారతదేశము వస్తున్నట్లు అధికార ప్రకటన వెలువడింది. యుగోస్లావియా ప్రధాని మార్పి 10, 17 తేదీల మధ్యకాలంలో భారతదేశంలో అధికార పర్యటనలో పర్యటిస్తారు.

జవహర్‌లాల్ నెహ్రూ మరణానంతరము స్లాంలోలిక్ భారతదేశము వచ్చారు.

యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధివర్గం

ఉభయదేశాలమధ్య వాణిజ్య పెంపు దలకుగల అవకాశాలను పరిశీలించే నిమిత్తం భారతదేశానికి యుగోస్లావియా అధికార ప్రతినిధివర్గమొకటి మార్పిలో రానున్నదని యుగోస్లావియా రాయబారి డా॥ రదిమోర్ ఉపలిక్ ప్రకటించారు.

దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందాలు చేసుకొనుటకు కూడా ఈ ప్రతినిధి వర్గము కృషి చేస్తుందని యుగోస్లావియా రాయబారి అహ్మదాబాదులో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ చెప్పారు.

భారతదేశాన్ని సందర్శించదలచిన దిగారోసుకూ భారత ప్రభుత్వము పంపిన ఆహ్వానాన్ని యుగోస్లావియా అధ్యక్షులు టిటో అంగీకరించినట్లు కూడా వీరు చెప్పారు

ఈ సంవత్సరమే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ యుగోస్లావియా వెళతారు- తమ దేశంలోని పత్రికలు కాంగ్రెసు అధ్యక్షులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్నట్లు వీరుచెప్పారు.

పాలెం కళాశాల భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం

రు 4 లక్షల సహాయానికి తెలంగాణ ప్రాంతీయ సంఘానికి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 19

మహబూబ్‌నగర్ జిల్లాలో పాలెంలోని శ్రీవేంకటేశ్వరఆర్టుఅండ్ సైన్స్ కాలేజి భవన నిర్మాణానికి వెంటనే రూ. 4 లక్షలు మంజూరు చేయవలసిందని తెలంగాణ ప్రాంతీయ కమిటీకి కాలేజిపాలకవర్గం ఒకవిజ్ఞప్తి పత్రాన్ని సమర్పించుకొన్నది ఈ కళాశాల భవనాలకు మొత్తం రూ. 10 లక్షలు అవసరమౌతుంది.

కాలేజి గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ కె. రామచంద్రారెడ్డి ఆ విజ్ఞప్తి పత్రంలోని వివరాలు పత్రికటిస్తూ పాలెం గ్రామీణ ప్రజలు తమ సహజ ప్రకృతి సిద్ధమైన పరిసరాలలో తక్కువ ఖర్చుతో ఉన్నత విద్యను తమ పిల్లలకు సమకూర్చాలని, కృషిచేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కేవలము 1800 జనాభాగల పాలెం గ్రామంలో కళాశాలను నడపడం కష్టసాధ్యమైన కార్యమని వారు చెప్పారు.

ఈ కళాశాల నుండి పి-యు-సి-పరీక్షకు వెళ్ళిన విద్యార్థులు 82 శాతం మంది ఉత్తీర్ణులయినారని, ఈ కళాశాలను కాంపిటేషన్ మాదిరి ఈదిన్న గ్రామంలో అభివృద్ధి చేయాలని ప్రజలు అభిలషిస్తున్నారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

బేరింగ్స్ యూనిట్‌లో ఉత్పత్తి హెచ్చింపునకై కేంద్ర సహాయం

ఉన్ని నూలు కర్మాగారానికి లైసెన్స్‌కోసం దరఖాస్తు పెట్టినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 19

500 కడుళ్ళతో ఒక ఉన్నినూలు కర్మాగారాన్ని నెలకొల్పడానికి లైసెన్స్ కోసం భారత ప్రభుత్వానికి హైదరాబాద్ ఉన్నిపారిశ్రామికోత్పాదక సహకార సంఘము దరఖాస్తు పెట్టుకొన్నదని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి వెల్లడించారు

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ కర్మాగారానికై రు. 24.80 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేయబడిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ షీట్‌గాను ఉత్పత్తికై లైసెన్సును పొందినదని ఒక హంగారీ కంపెనీతో ఒప్పందం కూడా కుదురుకోడం జరిగిందని, 1967వరకు ఈకర్మాగారం ఉత్పత్తిని ప్రారంభించగలదని మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

బేరింగ్స్ యూనిట్ విస్తరణ

రాష్ట్రంలోని బేరింగ్స్ యూనిట్ కర్మాగారాన్ని విస్తరించే ఉద్దేశము వుందని, ఈ యూనిట్‌లో 20 50 లక్షల బేరింగ్‌ల నుండి 100 లక్షల బేరింగ్‌లవరకు ఉత్పత్తి హెచ్చించవలసిందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థకు సూచించినదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు. ఈకర్మాగారం విస్తరణకు ఆర్థిక సహాయము కావలసివుంటే కేంద్ర ప్రభుత్వము పరిశీలించగలదనినమ్మివున్నట్లు ఆయన వివరించారు.

శ్రీయుతులు ఎ. సర్వేశ్వరరావు, వి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రంలో పెట్రో కెమికల్ కర్మాగారాలు ఇంతవరకు నెలకొల్పబడలేదనిముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్ర, తెలంగాణలలోని ఆయుర్వేద చట్టాలను ఏకీకరించిచేసట్టాన్ని రూపొందించాలని రాష్ట్ర న్యాయ కమిషన్ చేసిన సిఫార్సుదృష్ట్యా ఆ చట్టం వాయిదాళాళో ప్రస్తుతం చిత్తు బిల్లుగా రూపొందించబడుతుందని శ్రీ వాలిలాకు సమాధానమిస్తూ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ చెప్పారు.

హైదరాబాదు యునాని ఆయుర్వేద కళాశాలల్లో పట్టాలు పొందిన వారిని "ఏ" తరగతి ప్రాక్టీసనర్లుగా నమోదు చేసుకోవలసిందని ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసిందని ఆయన చెల్లడించారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావుకు సమాధానమిస్తూ వాల్లో ప్రణాళికాకాలములో రాష్ట్రంలో మాతన విశ్వవిద్యాలయాన్ని స్థాపించే ప్రతిపాదన లేదని, ప్రణాళికా సంఘం ఈ విషయములో ప్రత్యేక సూచనలు చేసిందని విద్యాశాఖమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి చెప్పారు.

ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతములోని కళాశాలల్లో ట్యూషన్ పద్ధతిని ప్రవేశపెట్టే ప్రతిపాదన లేదని విద్యామంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాకినాడ, అనంతపూర్‌లోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలలో పోస్టుగ్రాజుయేటు కోర్సులను ప్రారంభించే ఉద్దేశంలేదని కూడా ఆయన అన్నారు.

సీలేరు ప్రాజెక్టు నివేదిక సిద్ధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

సీలేరు విద్యుత్కేంద్రము సాంకేతిక నివేదికను లెనిన్‌గ్రాడ్ ఇంజనీర్లు సిద్ధం చేసినట్లు టాస్‌సంస్థ తెలియజేస్తున్నది.

ఈ విద్యుత్కేంద్రం తొలిదశలో 1.15లక్షల కిలోవాట్ల శక్తిగలమూడు జనరేటర్లుపనిచేస్తాయి- తరాతదశలో ఈఉత్పత్తిశక్తిద్విగుణీకృతము కావించబడుతుంది-

రష్యా నిపుణులు డిజైన్ చేసిన బదవ జలవిద్యుత్కేంద్రము ఈసీలేరు ప్రాజెక్టు.

లోనే కొనాడట. దర్యాప్తు సాగుతున్నది, ప్రయాణీకుని నిర్బంధించారు-

14వ సంయుక్త వారం

జమీందార్

అద్భుతాతిశయదాయకమగు చిత్రం
విజయవాడ. మామునూరు రావు
బ్రాత తోట్టాలెట్టి కృష్ణమూర్తి

సాగర్ సెలెక్టు
హైదరాబాద్ లోలారం
ఆటలు: 3-15, 6-00, 9-30
—వాడి రిలీజ్

19వ వారం
హృద్యమైన సంగీతంతో వినోదాన్నిచ్చే
ఉత్తమ చిత్రం
ఎన్. ఎన్. సిప్పీ వారి:
గుమ్నామ్
(ఈస్ట్‌మన్ కలర్)
(సరోజనులకు మాత్రమే)

తా: సంధా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.
దర్శకత్వం: సంగీతం:
రాజానవాతే శంకర్ జైకిషన్
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30
ప్రకాష్ అమర్ చాయా
గుల్బర్గా జాల్నా
శారద-నాందేడ్
—విజయ రిలీజ్

6వ సంయుక్త వారం
తేజ్ పిక్చర్స్:
"రాకా"
(రంగుభాగం కలర్)

తా: దారాసింగ్ ముంతాజ్, కె.ఎన్. సింగ్, శ్యామ్‌కుమార్, టుక్‌టుక్, మకిలాఖాన్ భూపాలి, కొత్తనటి మధుబాల చెల్లెలు గంగ.
దర్శకత్వం: సంగీతం:
కేదార్ కపూర్ దత్తారామ్
ఎస్టేట్-హైదరాబాద్
నేడు 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30
జియా మనోహర్
మల్లేపల్లి హైదరాబాద్
రోజు 3 ఆటలు. 3.30, 6-30, 9-30
—మెహతా టాకీస్ రిలీజ్

చాంద్రి విశ్వావసు సం॥
మాఘ కృష్ణ అమావాస్య
సా 1-19 ధనిష్ఠ ప 1-4
రాత్రి 9-46 మొ: 11-34 వరకు
(శాలివాహనశకము: 1-12-1887)
20-2-1966 ఆదివారము

చాంద్ర విశ్వావసు సం॥
ఫాల్గుణ శుద్ధ పాడ్యమి
రా 6-47 శతభిషం సా 4-36
రాత్రి 11-45 మొ: 1-32 వరకు
చంద్రోదయము
(శాలివాహనశకము : 2-12-1887)
21-2-1966 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20 ఫిబ్రవరి 1966 ఆదివారం

నాగ విద్రోహులతో చర్చలు

—(o)—

నలుగురు సభ్యులుగల నాగ విద్రోహుల ప్రతినిధివర్గ మొకటి మొన్న ఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని గంటసేపు చర్చలు జరిపినది. మొన్న ఢిల్లీలో నాగ ప్రతినిధి వర్గము ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో జరిపిన చర్చలలో నాగ భూమికి సంబంధించిన శాంతి సంఘపు ముగ్గురు సభ్యులు గూడ పాల్గొనినారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో మొన్న ప్రారంభమైన యీ చర్చలు మరునాడు గూడ కొనసాగగలవని పత్రికలలో వార్త ప్రకటితమైనది. మొన్న ప్రధానమంత్రి శ్రీమతి గాంధితో చర్చలు జరిపిన తరువాత శాంతి సంఘము, నాగ విద్రోహుల ప్రతినిధివర్గము వెలువరించిన ప్రకటనల ప్రకారము "అత్యంత సుహృద్భావ" వాతావరణములో యీ సంభాషణలు కొనసాగినట్లు తెలియుచున్నది. శాంతి సంఘము, నాగవిద్రోహుల ప్రతినిధివర్గము తమ తమ ప్రకటనలలో ప్రధానమంత్రి శ్రీమతి గాంధితో జరిగిన సమావేశము "విజయవంతమై"నట్లుగా గూడ అభిప్రాయపడినవి. వీరి ప్రకటనలలో వెల్లడియైనట్లు మొన్నటి సమావేశము విజయవంతమయినచో సంతోషించని వారుండరు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ, శ్రీ చాలిహా, రెవరెండ్ మైకేల్ స్కాట్ సభ్యులుగా నున్న శాంతి సంఘము ప్రయత్నముతో నాగ విద్రోహుల ప్రతినిధి వర్గము ఢిల్లీకి రావడము, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరుపడము, యీ చర్చలు సుహృద్భావ వాతావరణములో కొనసాగడము ఆశాపూరితమయిన విషయాలు. శాంతి సంఘము సభ్యుడు, అస్సాం ముఖ్యమంత్రి అయిన శ్రీ బి. పి. చాలిహా మొన్న ఒక ప్రకటనలో పేర్కొనినట్లు చాల సంవత్సరాల సంఘర్షణ తరువాత మొన్న ఢిల్లీలో యిటువంటి సమావేశము జరిగినది; ఆయన మాటలలో యిది గొప్ప సంఘటన. ప్రధాన మంత్రి శ్రీమతి గాంధితో ప్రారంభమయిన చర్చలు నాగ భూమిలో సుస్థిరమయిన శాంతికి, భారత అంతర్భాగముగా నాగ రాష్ట్రము సర్వతోముఖాభివృద్ధికి దారితీసినచో నిజంగానే యిది గొప్ప సంఘటన కాగలదు. అయితే యిది అంత సులభమయిన విషయము కాదు; యిందుకు నిదర్శనము ఢిల్లీలో నాగవిద్రోహులు అనుసరించిన వైఖరియే.

పగటి వేషాల వారివలె నలుగురు సభ్యులున్న నాగప్రతినిధి వర్గములో ఒకరు నాగభూమి "ప్రధాన మంత్రి"గా పేరు పెట్టుకొనడము, తాము నాగ ఫెడరల్ ప్రభుత్వపు ప్రతినిధులయినట్లు ప్రకటించుకొనడము తీవ్రమయిన విషయము. నాగ విద్రోహులు హింసాత్మకమయిన నేరాలు చేసినవారు యింకను యిదే వైఖరిని అవలంబించినచో నాగ సమస్య శాంతియుతముగా పరిష్కారము కావడము కష్టము. గడచిన రెండు సంవత్సరాలపాటు జరిగిన చర్చలలో నాగ విద్రోహులు, భారత ప్రభుత్వపు ఉద్దేశ్యాల మధ్య పెద్దగా విభేదము కనుపించలేదని శ్రీ చాలిహా తన ప్రకటనలో వివరించినాడు. భారత అంతర్భాగముగా నాగభూమి అభివృద్ధి చెందడమే భారత ప్రభుత్వపు పరమోద్దేశ్యము; యీ ఉద్దేశ్యముతో నాగ విద్రోహులు అంగీకరించినచో నాగ సమస్య శాంతియుత పరిష్కారములో నున్న క్లిష్టత తొలగి పోగలదు. ఇందుకొరకు గట్టి కృషి జరుపడము శాంతి సంఘము బాధ్యత. నాగ సమస్య పరిష్కారానికి చర్చలు జరుగవలసినదే; వివిధ మార్గాలు అన్వేషింపబడవలసినదే. అయితే నాగ విద్రోహుల విధ్వంసక చర్యలను మాత్రము భారత ప్రభుత్వము యెంతమాత్రము సహించగూడదు.

వచ్చేయేడు మరి గడ్డు సంవత్సరం

విధ్వంసాత్మకమైన ఆందోళనవల్ల సమస్యతీరదని కేరళప్రజలకు ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫి॥ 19

స్వాతంత్ర్యానంతరం వచ్చేసంవత్సరమే గడ్డుసంవత్సరం మరోటి ఉండబోదని నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

ఈవాడు దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆహారసమస్య అని ఆమె స్పష్టీకరించారు.

నిన్న ఢిల్లీలో రఫీ అహ్మద్ కిద్వాయి 71వ జయంతి సందర్భంగా జరిగినసభలో మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిర ఆహారసమస్య జాతీయ సమస్యగాని ప్రాంతీయ రాష్ట్రీయ సమస్య కాదన్నారు. కేరళలో సాగుతున్న ఆందోళనాత్మక వైఖరులను ఆమె తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి పనులవల్ల దేశానికి లేశమాత్రమైనా లాభం లేదన్నారు.

రెండువంటలమధ్యకాలంలో ఆహార విధానాన్ని మార్చడం సాధ్యపడదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. దిగుమతి చేసుకొనే ధాన్యాన్ని పూర్తిగా ప్రయోజకరంగా వినియోగించుకోవాలని ఆమె అభిలషించారు. తక్కువగా లభించే వస్తువుల స్థానే అధికంగా లభించే వస్తువులను వాడకం చేసే అలవాట్లు మార్చుకోవలసినదనూ పూనుకోవాలి అని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

కేరళాందోళనను ప్రస్తావించగా శ్రీమతి ఇందిర అది విధ్వంసాత్మకంగా ఉందనీ కేవలం ప్రభుత్వ ఆస్తులను ప్రజోపయోగ సర్వీసుల్ని రెండుగుట్టి నష్టపరిచి లాభం లేదనీ రహదారి సౌకర్యాలు దెబ్బతిని కేరళకు నష్టమే అయ్యే ఆహార ధాన్యాలు చేరడము ఆలస్యం కాగలదనీ మందలించారు.

కేరళప్రజల పట్ల పూర్తి సానుభూతి నున్నప్పటికీ వారి విధ్వంసాత్మకాందోళనను తాను నిరసిస్తున్నానని శ్రీమతి ఇందిర పేర్కొన్నారు.

పరస్పర చర్చలు, సమాలోచనల వల్ల సమస్యలు పరిష్కారం కాగలవనీ ఒక్క మన దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలే కాక అన్నివిధాలుగా అంతర్జాతీయ సమస్యలు కూడా పరిష్కారమౌతాయనీ ఆమె అన్నారు.

కరువు సమస్యా పరిష్కారానికి ఇండియాకు అధిక సహాయం

ఇవ్వాలని బ్రిటిష్ ప్రధానిపై పార్లమెంటు ఒత్తిడి

లండన్, ఫి॥ 19

భారతదేశంలో కరవు పరిస్థితులు నెలకొనడంవలన ఆ దేశానికి అధిక సహాయ నిధులివ్వాలని బ్రిటిష్ పార్లమెంటు ప్రధాని విల్సన్‌ను ఒత్తిడి చేస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధికి సత్వరం సహాయంచేయకపోతే కాత్కాలిక, దీర్ఘకాలికపరిణామాలు చాలా తీవ్రమౌతాయనీ లేబరుపార్టీ సభ్యులు ఫిలిప్ నోల్ బేకర్ అన్నారు.

వద్దిలేకుండా బ్రిటన్ భారతదేశానికి 75 లక్షల స్టెర్లింగు అప్పు ఇచ్చినదనీ, దానితో 60 లక్షల స్టెర్లింగ్, ఆ దేశపు అభివృద్ధికి వినియోగించబడుతుందనీ ఇరిపోగా మిగిలిన సొమ్ము కరువు సమస్యాపరిష్కారానికి సరిపోతుందాలని ప్రతిపక్ష నాయకులు ఎడ్వర్డు హీత్ అన్నారు. అవసరమైతే భారతదేశంలోని లేవులలో ఆహార ధాన్యాలమదింపుటకు అవసరమయిన యంత్రపరికరాలను ఇచ్చుటకు బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా అనికూడా హీత్ ప్రశ్నించారు

అవసరాన్నిబట్టి ఇపుడు భారతదేశానికి ఇస్తున్న అప్పులోనే కరువుకు అధికభాగం కేటాయించవచ్చనీ, అవసరమైతే అప్పుగా ఇస్తున్న మొత్తాన్ని పెంచుతామనికూడా బ్రిటిష్ ప్రధాని చెప్పారు.

భారతదేశం కరువుసమస్య పరిష్కరించుకొనుటలోసాయపడుటకు బిలుగా బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ ప్రభుత్వాలు సమష్టిగా అలోచించుటేగాక భారతదేశంతోకూడా సంప్రదిస్తున్నాయి.

పార్లమెంటరీ సభ్యత్వానికి శ్రీ గోల్‌వాల్కర్?

నాగపూర్, ఫి॥ 19

రానున్న సాధారణ ఎన్నికలలో పార్లమెంటు సభ్యత్వానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ నాయకుడయిన శ్రీ యమ్ యస్. గోల్‌వాల్కర్ నిలబడనున్నట్టు, రూఢిగా తెలుస్తున్నది.

అయితే ఆయన ఏ నియోజక వర్గంనుంచి నిలబడుతారో ఇంతవరకూ ఎవరికీ తెలియదు.

(యు. పి. యస్)

రష్యాలో హిందీకి బహుళ ప్రచారం

కొత్తఢిల్లీ, ఫి॥ 19

మాస్కోలోని అంతర్జాతీయ సంబంధాల విద్యాసంస్థలోని హిందీ, ఉర్దూ భాషల అధ్యాపకుడు ప్రొఫెసర్ ఎల్. ఎమ్ దిమ్‌షిట్స్ నేడు ఇల్సా కాలేజీలో ప్రసంగిస్తూ హిందీభాష తమదేశంలో అంతకంతకూ బహుళ ప్రచారాన్ని పొందుతున్నదని చెప్పారు.

హిందీ వ్యాకరణంగురించి తాను వ్రాయబోతున్న గ్రంథానికి సమాదారం సేకరిస్తున్నదిమ్‌షిట్స్ సాంస్కృతిక అదాన ప్రదాన కార్యక్రమంకింద భారతదేశానికి వచ్చారు సోవియట్ దేశంలో యిప్పుడు హిందీ రష్యన్-రష్యన్-హిందీ నిఘంటువులు అరుదుగా దొరుకుతున్నాయి. వాటిలో రెండింటిని ప్రొఫెసర్ దిమ్‌షిట్స్ తయారు చేశారు.

ఢిల్లీలో సిక్కిం మహారాజా

చర్చలు సంతృప్తికరం

కలకత్తా, ఫి॥ 19

సిక్కిం మహారాజా పాల్డెన్ తొండప్ నామ్‌గ్యాల్ నేడు దమదం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వంతో ఢిల్లీలో కొన్ని పరిపాలనాంశాలపై తాను జరిపిన చర్చలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు.

రేపాయన గాంగ్‌టక్ వెళ్తారు.

లోహ క్షయాన్ని నిరోధించడ మెలాగ?

లోహక్షయము జేగురు, ఆకర వాయువులు, నీరు, విద్యుచ్ఛక్తి మొదలైనవాటి ప్రభావము వల్ల లోహాలు నాశనము కావడము. లేక హరించడము, లోహ క్షయానికి కారణాలు అనేకము కావచ్చు. కాని వాటి సారాంశము మాత్రము ఒకటే. చివరికి లోహాలు మిశ్రమ పదార్థాలుగా తయారవుతాయి. ఈమార్పు మూలముగా వాటిపైన తుప్పులాంటి పొర ఏర్పడటము, పగుళ్ళు గావడము, అది శిథిలమవడము అనేవి సంభవిస్తాయి. సాంకేతిక శాస్త్రానికి యీ లోహ క్షయమనేది అత్యంత పురాతనమూ, ప్రమాదకరమూ అయిన శత్రువు. ప్రపంచములో ఉత్పత్తి అయ్యే లోహములో 10 శాతము లోహాన్ని ఇది తినివేస్తుంది. ఇంకా పూర్తి కాని లెక్కల ప్రకారము సోవియట్ దేశములో ఏటా 50-60 లక్షల టన్నుల లోహం హరించిపోతోంది. మరోలా చెప్పాలంటే ఒక పెద్ద ఉక్కు పరిశ్రమ ఉత్పత్తి చేసేటంత లోహము సాలీనా గాలిలో కలిసిపోతుందన్నమాట. అమెరికాలో యీ నష్టం ఇంకా ఎక్కువగా వుంటుంది.

అందుచేతనే పురాతన కాలం నుంచీ కూడ మానవుడు యీ లోహ క్షయాన్ని నిరోధించడానికి వివిధ ఉపాయాలను కనిపెడుతున్నాడు.

ఇందుకు పూర్వకాలములో ఉపయోగించిన పద్ధతుల జాలూకు రహస్యాలన్నీ మరికి పూర్తిగా తెలియవు. కాని ఒక విషయము మాత్రము నిజము. ఆదేమిటంటే లోహాలను కరగించేటప్పుడు వాటికి కొన్ని సామాన్యమైన, సహజమైన పదార్థాలను జత చేస్తూ వుండేవారు, ఇప్పుడు లోహాలతో చేసిన వస్తువులను ఈక్షయం నుంచి కాపాడేటందుకు అనేక పద్ధతులు అమలులో వున్నాయి. వాటిలోకొన్ని ఇనుము ఇతరలోహాలకు పైన తగరము, నికెలు, లేక క్రోమ్ మొదలైన వాటితో పూతలు, లేక మలామాలు పెట్టడం. లోహపు వస్తువులకు తరచు, రంగులు, రబ్బరు పూతలు, పింగాణీ పూతలు మొదలైనవి పెడతారు. లోహక్షయాన్ని నిరోధించడానికి రసాయనిక పూతలు కూడా వెట్టవచ్చు. ఉదాహరణకు ఎల్యూమినం వస్తువుల పైభాగాలను ఎక్కువ ఉష్ణోగ్రతలో క్షారముతోను, శక్తివంతమైన ఆక్సిడెంటుతోనూ ట్రీట్‌చేస్తే ఫలితముగా ఏర్పడే ఎల్యూమినం ఆక్సైడు పొర ఆ లోహాన్ని చెడిపోకుండా కాపాడుతుంది. ఆదేవిధంగా పోస్ఫేటులతో కూడా లోహాలను ట్రీటు చేయవచ్చు. లోహాలకు ఎలెక్ట్రో-కెమికల్ రక్షణ నివ్వడం కూడ ఒక మంచిపద్ధతి. ఓడలపైన ఉక్కులకు ఆవిధముగా ఎలెక్ట్రో కెమికల్ తగరపు లేక మెగ్నీషియంతో లోహపు రేకులను అతుకుతున్నారు.

లోహక్షయ నిరోధక పదార్థాల నుపయోగించడము అత్యంత ఉపయుక్తమైనపద్ధతి. రసాయనశాస్త్రజ్ఞులుఇటీవల ఒక కొత్త రకమైన రసాయనిక మిశ్రమ పదార్థాన్ని కనిపెట్టారు. అదిచాలా అరుదుగా లభించేవాటిలో ఒకటియైన లెక్కిమియమ్ అనే మూల ద్రవ్యపు యొక్క రసాయనిక మిశ్రమము, నీటిలోవుండే లోహాలను చెడిపోకుండా కాపాడటంలో అది బాగా పనిచేస్తుంది.

గతములో యీ లెక్కిమియము భూమిలో సహజంగాకూడా లభించేదనడములో సందేహములేదు కాని ఇప్పుడా మూలద్రవ్యం, రేడియోయాక్టివ్ శిథిలత ఫలితముగా అంతర్ధానమయి పోయింది. సూర్యుని నర్ణపటలంలోనూ, కొత్తగావుట్టిన వజ్రాలలోనూ, శాస్త్రజ్ఞులు విద్యుత్‌పూరిత లెక్కిమియం జాడలను కనుగొన్నారు.

ఇటీవలనే, లెక్కిమియం మిశ్రమాల లక్షణాలను గురించి పరిశోధనలు జరిపేటప్పుడు, సోవియటు విజ్ఞానశాస్త్ర పరిషత్తు భౌతిక రసాయనిక శాస్త్రసంస్థలోనిశాస్త్రజ్ఞులు చాలా అసాధారణమైన సంగతులను కొన్నిటిని తెలుసుకున్నారు. ఆరమ్‌లో లోహపు రేకును మంచి నీళ్ళలో ముంచితే వెంటనేదానిమీద ఒకతుప్పు పొరఏర్పడుతుంది, అవక్షేపాలు కలిసిన నీటిలో ముంచితే ఆది ఇంకా ఎక్కువగా ఏర్పడి ఆ లోహం ఇంకా త్వరగా చెడిపోతుంది. కాని అధ్యాపకులకు చాలాకొద్ది లెక్కిమియంను- ఒక లీటరుకు ఆరు మిల్లీగ్రాముల లెక్కిమియం కలపితే అందులో నుంచిన ఇనుపరేకు, నీటిలో కొన్ని నెలలపాటు వున్నా కూడా తుప్పుపట్టదు.

కాని యీ లక్షణం కొన్ని లెక్కిమియం మిశ్రమాలలోనే వుంది. శాస్త్రజ్ఞులు కనిపెట్టిన యీ కొత్త విషయానికి ఆచరణలో ఎంతో ప్రాముఖ్యము వుందనేది ఇప్పుడే చెప్పజాలము. ఎందుచేతనంటే యీ లెక్కిమియం మనకు చాలా తక్కువగా లభిస్తుంది. అదికనక ఎక్కువగా దొరికితే, లోహక్షయనివారణసమస్య చాలావరకు పరిష్కారం అవుతుంది.

శాస్త్రజ్ఞులు మరియొక ఆసక్తిదాయకమయిన విషయాన్ని తెలుసుకున్నారు. రసాయనికంగా పరిశుభ్రమయిన లోహం తడిగాలికి గాని నీటికిగాని గురిఅయితే వాటిలో వుండేఉదజనిని అది పీల్చుకుంటుంది. తత్ఫలితంగా ఆలోహం క్షయము పొందదు. ఇది చాలా ఆశ్చర్యంగా కనబడవచ్చు. కాని నిజం. రసాయనికంగా చాలా పరిశుభ్రమయిన లోహాలు ఎంతమాత్రము క్షయం పొందవు. భారత రాజధాని నగరమయిన ఢిల్లీలో చాలా శతాబ్దాల క్రితం నిర్మింపబడిన ఒక ఇనుప స్తంభం వుంది. దానిమీద ఇప్పటికీ తుప్పు అనేది ఎక్కడాకనిపించదు.

పరిశుద్ధమయిన లోహాలకు పరిశ్రమలలో చాలా ఉపయోగాలున్నాయి. టంగ్‌స్టన్, ఎల్యూమినం, నియోబియం, మెగ్నీషియం, క్రోమ్. మొదలయిన లోహాలను ప్రిసెస్ చేయడానికిముందు ప్రత్యేకంగా "చికిత్స"చేస్తే వాటితో అతిసన్నని తీగలను, రేకులను తయారుచేయవచ్చు.

-యూరీదుగోవ్

ప్రకటన

హైదరాబాద్ స్పెషల్ ప్లేగు ఆఫీసుకు 1-4-66 నుండి 31-3-67 వరకు కిరోసిన్ ఆయిల్, ఫినాయిల్ ఎసెన్స్, గోధుమ పిండి, గ్రాస్ ఆండ్ ఫిల్లి (ఆయిల్ కేక్స్) మొదలగు వస్తువుల సరఫరాకు టెండర్లు కోరబడుచున్నవి.

కోరబడు వస్తువుల జాబితా కంట్రాక్టు నిబంధనలను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయంనుండి, పనివేళలలో పొందవచ్చును.

టెండర్లు 25-2-66 సా॥ 3-0 గం॥ లోపు యీ కార్యాలయానికి అందజేయవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-0 గం॥ హాజరయిన టెండర్దార్ల సమక్షంలో తెరువబడును

25-2-66 సా॥ 3-0 గం॥ తరువాత ఏ టెండరూ అంగీకరించబడదు.

రీజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ (జి)
హైదరాబాద్.

పాణ్యం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సిమెంట్‌నగర్, P. O. బుగ్గానిపల్లి, ఆర్. ఎస్. (కర్నూల్ జిల్లా)

ప్రభుత్వేతర ప్రజల కొనుగోలుదార్లందరికి

"వీరమిడ్" బ్రాండ్ పోర్టుల్యాండ్ సిమెంటు 15 టన్నులు అంతకు ఎక్కువ కావలసిన వారు తమ డిమాండులను మాతో దిగువ నుదాహరించిన మార్కెటింగ్ జోనులలో రిజిస్టర్ చేయించుకోవలసినదిగా మా ఖాతాదార్లను కోరుచున్నాము.

31-3-66 మొదటి 3 మాసముల అంతమునకు పూర్తి వాగన్ లోడ్స్‌లో ప్యాక్‌చేసిన సిమెంటు కొరకు ఎఫ్. ఒ. ఆర్. దూరపు ధర స్థానిక పన్నులతోసహా మెట్రిక్ టన్నుకు రు 171-12.

రిజిస్ట్రేషన్ దరఖాస్తు ఫారములు మా సేల్స్ డిపార్టుమెంటు సిమెంట్‌నగర్ P. O. వయా బుగ్గానిపల్లి ఆర్. ఎస్. కర్నూల్ జిల్లానుండి పొందవచ్చును.

మార్కెటింగ్ జోన్

మా ఫ్యాక్టరీ మార్కెటింగ్ జోన్‌లో చేర్పబడిన రైల్వే స్టేషన్లు.

ఆంధ్రప్రదేశ్

(1) బుగ్గానిపల్లి - ప్రకాశం, గుంతకల్ (శంకరితో గుంతకల్ కామన్)
(2) బుగ్గానిపల్లి - గుంటూరు (కృష్ణ, మాచెర్ల, విజయవాడతో గుంటూరు కామన్)
(3) ప్రకాశం - సికింద్రాబాద్ (పాకాల, మంచిర్యాల, మాచెర్ల, విజయవాడతో హైదరాబాద్ సికింద్రాబాద్ కామన్)
(4) గుంతకల్ - బళ్ళారి రాయదుర్గ (పాకాలతో కామన్)

మైసూరు రాష్ట్రం

(1) బళ్ళారి - హోస్పేట్ (పాకాలతో కామన్)
(2) హోస్పేట్ - గుండారోడ్-కొటూరు (పాకాలతో కామన్)
(3) గుండారోడ్ - సోమెహల్లి (పాకాలతో కామన్)
(4) హోస్పేట్ - గదగ్ (రాయచూర్ జిల్లాలోగల సెక్షన్ మాత్రమే పాకాలతో కామన్)
(5) గుంతకల్ - గుల్బర్గా (బి. జి) రాయచూర్, గుల్బర్గా జిల్లాలలో పాకాలతో కామన్)

మహారాష్ట్ర స్టేట్

(1) జాన్సర్ - పర్భణి
(2) పర్భణి - పర్లి-వైద్యనాథ్ } ప్రభుత్వ సిల్లయిదార్లకు మాత్రమే.
(3) మడ్‌ఖేడ్ - ఆదిలాబాద్

Pyramid Personifies Permanence

P. C. 808

1966-67 వార్షిక ప్రణాళికా వ్యయం రు. 2086 కోట్లు

వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ఇవ్వబడే సూచన

న్యూఢిల్లీ, ఫి॥ 19

పార్లమెంటులో లోకసభకుసమర్పించబడనున్న 1966-67 వార్షిక ప్రణాళికా వ్యయం రు. 2086కోట్లుఉంటుందని, వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యము ఇవ్వబడుతుందనీ, పలు రంగాలలో పూర్తి కావలసి ఉన్న ప్రాజెక్టుల పూర్తిచేయుటకు ఈ ప్రణాళికా కాలములో కృషి జరుగుతుందనీ భావించబడుతున్నది.

ఈ మొత్తంలో కేంద్ర, రాష్ట్రాల వ్యయం రు. 1095 కోట్లనీ, యూనియన్ ప్రాంతాలకు రు. 931 కోట్లు కేటాయించబడినదనియవి తెచ్చినది.

ఈ వార్షిక ప్రణాళికా వ్యయము మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలోని ఆఖరు సంవత్సరపు వ్యయంకన్న తక్కువగానే ఉంటుంది. ఈ ప్రణాళికలో ఇంతకుముందుకన్న అధికమొత్తం (సుమారు రు. 886 కోట్లు) కేటాయించబడినదని తెలియవచ్చింది.

సాగునీరు, విద్యుచ్ఛక్తికి రు. 469 కోట్లు, గనులు, పరిశ్రమలకు రు 529 కోట్లు, రవాణా, వార్తాప్రసార సౌకర్యాలకు రు 484కోట్లు సాంఘికసంక్షేమానికి రు. 298 కోట్లు, ఇతర కార్యక్రమాలకు 20 కోట్ల రూపాయలూ కేటాయించబడింది.

ఈ వార్షిక ప్రణాళికా వ్యయానికి సహాయంగా కేంద్రం రాష్ట్రాలకు రు 515 కోట్లు ఇస్తుంది. ఇదికాక రు. 120కోట్లకు రాష్ట్రాలు తగిన వనరులు చూచుకోవాలని ప్రణాళికా సంఘం సూచించింది. రు. 102 కోట్లు సేకరించగలమని రాష్ట్రాలుతెలిపాయి ఇంకా పూర్తిచేయవలసిన పొమ్మును రాష్ట్రాలు ఎలాపూర్తిచేసేదీ అని తమ 1966-67 వ సంవత్సరపు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తేగాని తెలియదు.

వర్షాభావం, రసాయనపు ఎరువుల కొరత కేంద్ర, రాష్ట్ర రంగాలలోని పరిశ్రమల లక్ష్యాలు అనుకున్న మేరకు పూర్తికాక పోవటంవంటి ఇబ్బందుల వలన అనుకున్న మేరకు సొమ్ము సేకరించటం కష్టమైనదని భావించబడుతున్నది.

త్వరలో భారతప్రధాని అధ్యక్షులు నాజర్ సంప్రదింపులు

అల్ అహ్రాంపత్రికాసంపాదకుని వెల్లడి

కైరో, ఫి॥ 19

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఐక్యఅరబ్బురిపబ్లిక్ అధ్యక్షులు నాజర్‌ను త్వరలో కలుసుకోవచ్చని అల్ అహ్రాం పత్రిక ప్రకటించింది.

తమదేశంరావలసినదిగా అధ్యక్షులు నాజర్ శ్రీమతి ఇందిరా గాంధిని ఆహ్వానించారనీ, వారు వాషింగ్టన్ వెళ్ళేటపుడు, కైరోలో ఆగుతారనీ, అల్ అహ్రాంసంపాదకులు ప్రాణిన వ్యాసంలో వెల్లడించారు.

ఈ పత్రికాసంపాదకులు ఈ మధ్య భారతదేశంవచ్చినపుడు శ్రీమతి గాంధితో వియత్నాం సమస్యతోసహా పలు సమస్యలను చర్చించామని వెల్లడించారు.

భారత పాకిస్తాన్ సంఘర్షణాశాలములోనూ, చైనాయుద్ధం సందర్భంలోనూ అరబ్బురిపబ్లిక్ భారతదేశాన్ని బలపరచలేదన్న దురభిప్రాయం భారతదేశంలో పొడసూపినదనీ కాని, విషమంగా పరిణమించిన సమస్యాపరిష్కారానికి తాము యత్నించామనీ ఈ పత్రికా సంపాదకులు వివరించారు.

భారతాహార నిధికై ఇటలీలో 2.3 కోట్ల సేకరణ

రోం, ఫి॥ 19

భారతదేశంలో ఆహార క్లిష్టతను ఎదుర్కొనడానికిగాను విరాళాలకు ఇటాలియన్ స్టేట్ రేడియో ద్వారా జరిగిన విజ్ఞప్తిపాటించి ఇప్పటికిఅన్ని రకాల ప్రజలూ కలిసి మొత్తం 2.3 కోట్ల రూపాయల విరాళాలు అందజేశారు.

రేపు ఆదివారం రాత్రితో ఈ నిధి సేకరణ ముగుస్తుంది.

క్వారీకూలి 7గురిమృతి

హజారీబాగ్ సమీపాన దుర్ఘటన

కలకత్తా, ఫి॥ 19

హజారీబాగ్ ప్రాంతంలో హెరన్ గంజ్‌సమీపాన తెల్లమట్టిరాయి క్వారీలో మొన్నజరిగిన ప్రమాదమందు చనిపోయిన వారిసంఖ్య 7 అని తెలుపబడుతున్నది. అనధికారికంగా తెల్లరాయి మోస్తున్న ఏగురు ఆడకూలీలు ఈ చనిపోయిన వారిలోఉన్నారు.

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

20—2—1966 ఆదివారము

మేలురకం తుర్కమన్ స్టేపుల్ పత్తి

ఈ భూగోళం మీద పండింపబడే పలురకాల పత్తిలోనూ ప్రఖ్యాతి గాంచిన యీజిప్షియను రకాలు (పిమా, మూరద్ మొదలైనవి) మేలైనవి. వాటి తాలూకుపోగులు బలముగానూ, పొడవుగానూ, మెత్తగానూ వుంటాయి. గతశతాబ్దము 70వ దశాబ్దములో వాటిలో కొన్ని రకాలు విత్తులు సోవియట్ దేశానికి తీసుకొని రాబడ్డాయి. అయినప్పటికీ యిక్కడి వాతావరణ పరిస్థితులలో పంట బాగా పండలేదు. హెక్టారుకు 2 మొదలుకి మెట్రికు సెంట్నర్స్ పత్తి మాత్రమే లభించ సాగింది. దక్షిణప్రాంతమైన తుర్కమేనియా యీనిలువైన పత్తిపంటను పండించడానికి తగినంత వైశాల్యము కలిగి లేదు.

సోవియట్ ప్రభుత్వం నెలకొల్పబడిన తరువాతనే యీ దేశములో పత్తిపంట త్వరితగతిని అభివృద్ధి చెందనారంభించింది. స్థానిక వాతావరణానికీ, భూమికీ అనుకూలమైన మేలు రకం స్టేపుల్ పత్తి మొక్కలను ఎన్నిక చేయడానికి సోవియట్ పరిశోధకులు పూనుకున్నారు. తుర్కమన్ పట్టణమైన కైరమ్-అలీకి చేరువలో 1926 లో యీ పని ప్రారంభింపబడింది. దానికి ఈజిప్షియన్ పత్తి గింజలే ప్రాతిపదికగా ఉపయోగింపబడ్డాయి. అనేక పరీక్షలు జరిపి ఉపయోగింపబడ్డాయి. అనేక పరీక్షలు జరిపి చేయబడ్డాయి, ఆ తరువాత అంట్లు కట్టేపద్ధతిని అవలంబించి వేరువేరు రకాల పత్తి మొక్కలు సృష్టించబడ్డాయి.

30 సంవత్సరాలలోనే యీపత్తి మొక్కలను పెంచే సోవియట్ వ్యవసాయదారులు ఆ మొక్కల లక్షణాలనే పూర్తిగామార్చివేశారు. త్వరగా పంటకు వచ్చేవి, ఎక్కువ పంటను యిచ్చేవి, స్థానిక వాతావరణ పరిస్థితులకు అలవాటు పడేవి అయిన మేలు రకము మొక్కలను వారు సృష్టించారు. తరువాత ఆ మొక్కల వ్యాధినిరోధకశక్తి కూడ పెంపొందింప జేయబడింది.

ఈరకాల మొక్కలు మిగతా వాటికంటే 10-15 రోజులు ముందుగానే కోతకు వస్తాయి. మొక్కలు చిన్నవిగా వుండి యంత్ర వ్యవసాయానికి, కోతకూ అనుకూలముగా వుంటాయి.

తుర్కమేనియాలోని బిలోటన్ మొక్కల పెంపక కేంద్రములో సృష్టించబడిన మేలు రకము పత్తి మొక్కలే సోవియట్ దేశములో 80శాతము పత్తి పండించే భూములలో ఉపయోగింపబడుతున్నాయి.

నెం 8763 1రు. అనే రకము పత్తి మొక్కలను సోవియట్ రైతులు ఎంతో మెచ్చుకుంటున్నారు. 1949లో అది రెండురకాల ఈజిప్షియన్ పత్తి మొక్కలతో అంటుకట్టబడింది. ఇదికోతకు రావడానికి ఎక్కువ కాలము తీసుకుంటుంది. అయినా మేలురకముపత్తి నిస్తుంది. ఈ రకముగా అంటుకట్టబడిన మరొకరకము పత్తి మొక్క నెం.6890 రు. అనేది. ఇది చిన్న మొక్క. త్వరగా కోతకు వస్తుంది.

ఈ అంటుమొక్కల తాలూకు గింజలను తీసి వేరే సారవంతమైన భూములలో నాటారు. మొక్కలు పెరిగే ఋతువులలో బలమైన ఎరువులుకూడా వేశారు. ఎక్కువ శ్రద్ధ తీసుకున్నకొలదీ వాటి తాలూకు ఉత్తమ లక్షణాలు బాగా బయల్పడసాగాయి. అప్పుడు వాటిలో త్వరగా కోతకు వచ్చే రకాలను, మంచి ఆకారములో పెరిగేవాటినీ వేరు చేశారు.

ఆవిధముగా లభించేపత్తిని తేలికపాటి రీలరీలలో పూర్తిగా పరీక్షించారు. ఉత్తమమైన పత్తి నిచ్చే మొక్కల తాలూకు గింజలను తీసి మళ్ళీ వేరే చోట నాటారు. ఈరకముగా అయిదేళ్లజరిపిన పరిశోధనల ఫలితమే నెం. 8763 అనే పత్తి మొక్క.

అభివృద్ధి చెందుతూన్న సోవియట్ వస్త్ర పరిశ్రమకు సన్నని పోగులుగల పత్తితో సహా చాలా పత్తి కావాలి, గట్టివి, పొడుగాటివి, సన్ననివి అయిన పోగులు గల పత్తి నిచ్చేవాటిలో యీ నెం. 8 63, ఉత్తమమైనది. మేలురకమైనపత్తిగా ఇది సోవియట్ పత్తి వ్యవసాయదారులందరిచేత గుర్తింపబడి మంచి ఖ్యాతిని సంపాదించింది.

1958లో పూర్తిగా పరీక్షింపబడినతరువాత యీ కొత్తరకంపత్తి సోవియట్ సమష్టి క్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ విరివిగా పండింపబడుతోంది! ఉదాహరణకు తుర్కమేనియాలోని గెయోక్-తెపెమండలములో 1964లో (యీ సంవత్సరం వ్యవసాయానికి చాలా అననుకూలమైన సంవత్సరం) యీ పత్తి హెక్టారుకు 40 మెట్రికు సెంట్నర్ల వంతున నిండింది.

ఈకొత్తరకం పత్తినుంచి ఉత్తమ శ్రేణికి చెందిన దారాలు తయారు చేయబడుతున్నాయి. అయినప్పటికీ యీరకముపత్తి మొక్కలో కొన్ని లోపాలుకూడా లేకపోలేదు. బూజు పట్టే వ్యాధికి అది తటుకోజాలదు.

తుర్కమెన్ శాస్త్రజ్ఞులూ, వ్యవసాయనిపుణులూ, యీబూజు వ్యాధిని ప్రతిఘటించగల పత్తి మొక్కలను యిప్పుడు అభివృద్ధి చేస్తున్నారు. వాటిలో ఒకటే నెం. 9078, అనేది. ఇది ఆ వ్యాధిని ప్రతిఘటించగలిగి వుండటమేగాక, త్వరగా పంటకు వస్తుంది. ఎక్కువ పంటను యిస్తుంది: ఇది యంత్రవ్యవసాయానికి అనుకూలముగా వుంటుంది. ముర్గాబ్ ఒయాసిస్ మండలములో యిది విరివిగా పండించబడుతోంది.

మరొక రకపు అంటుమొక్కకూడా ఎక్కువ పత్తి నిస్తోంది. ఎక్కువ రెమ్మలు గల మొక్కతో, రెమ్మలు లేకుండా ఆకుల మొదట్లోనే కాయలుకాసే మొక్కలను అంటుకట్టి యీకొత్త రకము పత్తిమొక్కను సృష్టించారు. ఈ కొత్త మొక్క 20-25 శాతము ఎక్కువ పత్తి నిస్తోంది!

దివాన్‌దేవిడివద్ద (నేడే) ఆదివారం ఉ॥ 10-00 గం.

వేలంఅమ్మకం

పెద్ద మొత్తంలోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు, కరుగేటెడ్ షీట్స్, ఐరన్ గర్డర్లు, విస్తీర్ణమైన దేవిడియొక్క అనేకరకముల నిర్మాణపు సామగ్రి, కొయ్య, స్టీల్ ఫర్నిచర్, వాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు అలంకరణ వస్తువులు, బంగ్లాయొక్క గృహోపకరణములు, మరియు ఒక టెక్స్‌టోల్ ఆయిల్ ఇంజన్ పనిచేసే స్థితిలో కి హెచ్. పి. ది

తె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
ఫోన్: 44111

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంటు రిజిష్టర్డు) మగవాండ్లుగాని ఆడవాండ్లుగాని గుప్తరోగముగలవారు మొదటిదినమే వచ్చి డాక్టరుగారిని సంప్రదించి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులకు బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడువలనవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు వివిధమువల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క రోగమైన, పైల్స్, దమ్ము వివిధమైన మీకు సంకోచములేకుండ బాగు చేయబడును. నరముల బలహీనత విజిలిమిషన్‌లతో చేయబడును ఒకే రోజు బాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు
సా॥ 5-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్ : **కుల్దీప్ మెడికల్ హాల్**
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్

మన నాయకులు-6:

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి (3)

(దివాకరుని వెంకటసుబ్బారావు, 240 విజయనగరకాలని, హైద్రాబాద్-28)

గత వ్యాసమందు ఈ జాతకునకు ప్రాప్తించిన మహాయోగములు, రాజయోగముల చెప్పియున్నాను. 1966 మార్చి 11వ తేదీ నుండి ప్రారంభమగు రాహుమహాదశలో రవ్యంతర ఫలముల అనంతరము ప్రాప్తించనున్న చంద్ర, కుజాంతరముల ఫలముల ఈ వ్యాసమందు తెలుపుచున్నాను. ఈ జాతకమందు మహాయోగ ప్రాప్తి రవి, బుధ,శుక్ర,కుజులనే ప్రాప్తింపగా శుభఫలదాతలైవారు. ఇందు శుక్ర, గురు, రవి, బుధులు పాపఫలములకు కారకులైనారు. రాహువు బుధనక్షత్రగతుడు. స్వనక్షత్రమందున్న బుధుడు బలవంతుడు. రవి శని నక్షత్రగతుడు. రాహువు లగ్నభావమునకు పాపఫలముల నీయగలడు. లగ్నాధిపతి శనిరాహు నక్షత్రగతుడై మారక స్థానమగు ద్వితీయమందున్నాడు. గాన ఇందు లగ్న, షష్ఠ భాగ్యఅష్టమభావములకు; శని, బుధ, రవి రాహులకు సంబంధము ప్రాప్తించినది. జాతకులకు ప్రాప్తించు యోగములనుభవనీయములగునా? అట్టిచో ఏకాలమందు ఎంతవరకు అనుభవింపనగునవనుమాంశములు ఋషిప్రోక్తమగు "ఆయుర్దాయం ధృవిజన్మకృతాన్యాత్ ఫలముదీరయేత్" ననుసరించి ఆయుర్భావనిర్ణయము జేసినగాని విచారింపరాదు. మంత్రేశ్వరుడు

శ్లో॥ లగ్నేంద్వోస్సదధీశయోరపి
మిథోలగ్నేశరంధ్రేశయో
దేశ్కాణా త్వనవాంశకాదపి
మిథ సద్వ్యాదశాంశాత్క్రమాత్
ఆయుర్దీర్ఘ సమాల్పతాం
చరనగ హ్యాంగైశ్చరే ధస్థిరే
బ్రాయాద్ద్వంద్వ చరస్థి
రైరుభయతైః స్థాసు ద్విదేహోటవై

ప్రథమమున లగ్నదేశ్కాణరాశి, చంద్రదేశ్కాణరాశి; ద్వితీయ పక్షమందు లగ్నేశనవాంశరాశి, చంద్రదేశనవాంశరాశి; తృతీయ పక్షమున లగ్నేశద్వాదశాంశరాశి, చంద్రదేశద్వాదశాంశరాసులను విచారింపదీర్ఘ, మధ్య, అల్పాయుర్దాయముల నిర్ణయింపవచ్చును.

ఈ జాతకమందు లగ్నదేశ్కాణరాశి మకరము (చరరాశి), చంద్రదేశ్కాణరాశి ధనుస్సు (ద్విస్వభావరాశి) గాన ఈపక్షమున అల్పాయుర్దాయము ప్రాప్తించినది ద్వితీయ పక్షమున లగ్నేశనవాంశరాశి కుంభము (స్థిరరాశి), చంద్రదేశనవాంశరాశి మీనము (ద్విస్వభావరాశి)గాన దీర్ఘాయుర్దాయము ప్రాప్తించినది తృతీయ పక్షమున లగ్నేశద్వాదశాంశరాశి కర్కటము (చరరాశి), చంద్రదేశద్వాదశాంశరాశి కుంభము (స్థిరరాశి)గాన మధ్యమాయుర్దాయము ప్రాప్తించినది.

శ్లో॥ లగ్నాధీశశుభాః క్రమాత్
బహుసూల్పాయూంషి కేంద్రదాగాః
రంధ్రే లోగ్నే ఖగస్తథా యదిగతా
వ్యస్తం విదధ్యుః ఫలమ్ జన్మేశాష్టమ
నాథయోరుదయ వచ్చి దేశయోర్మైత్రి
తో భాస్వల్లగ్నపయోశ్చి రాయు
రహితే ల్పాయుః సమైర్మధ్యమః॥

లగ్నాధిపతి, శుభగ్రహములు కేంద్రస్థానములయిన పూర్ణాయుర్దాయమని పణఫరములందున్న మధ్యమమని అపోక్లిమములందున్న అల్పమని భావింపవలెను. అష్టమాధిపతి, పాపులు పైన క్రమమున స్థితినొందినఫలములు క్రమముగా వ్యత్యయస్థితినొందును. అనగా కేంద్రములందున్న అల్పాయువు, పణఫరములందున్న మధ్యమాయువు, అపోక్లిమము లందున్న పూర్ణాయువు ప్రాప్తించును.

చంద్రరాశ్యధిపతి, తదష్టమాధిపతి మిత్రులయిన పూర్ణాయువని, వారు సములైన మధ్యమాయువని. శత్రులయిన అల్పాయువని, ఈక్రమముననే లగ్నాధిపతి, అష్టమాధిపతిరవి, లగ్నాధిపతుల విచారించి ఆయుర్నిర్ణయము చేయవలెను.

ఈజాతకమందు లగ్నాధిపతి, ఒక శుభగ్రహము (గురువు) కేంద్రవర్తులు ఇతర శుభగ్రహములలో బుధ, శుక్రులు పణఫరము నందు, చంద్రుడు అపోక్లిమము నందున్నారు. గాన పూర్ణాయురాయ మనరాదు. పాప గ్రహములందులేదుశని, కేంద్రమందు రవి పణఫరమందు, కుజ రాహులు అపోక్లిమములందున్నారు గానపూర్ణాయుర్దాయము ప్రాప్తించ లేదు.

చంద్రరాశ్యాధిపతి గురువు, చంద్రాత్మ అష్టమాధిపతి చంద్రుడు. చంద్రునకు గురువు సముడు. గురువుకు చంద్రుడు మిత్రుడు తత్కాలిక స్థితి విచారింపగా గురు, చంద్రులు శత్రువులైనారు. తాత్కాలిక శత్రువునైన క్రిక సముడైన శత్రువగునన్నాడు. ఇందు ప్రథమమున చంద్రరాశ్యధిపతి ప్రబల వయస్సున్నందునవీరల సంబంధము గురునితోపాటు రంధ్రంపగావీరునములైనారు. తన్మూలకముగా మధ్యమాయుర్దాయము ప్రాప్తించినది.

రవికి లగ్నాధిపతియగు శని సహజ శత్రువు ఈ జాతకమందు వీరలకు తాత్కాలిక మిత్రత్వము ప్రాప్తించినది. గాన ఈ క్రమములు సములైనందున మధ్యమాయుర్దాయమును సూచింపుచున్నవి.

శ్లో॥ లగ్నాధిపో లగ్నసవాంశనా
యకో జన్మేశ్వరో జన్మనవాంశ
నాయకః
స్వస్వాష్టమేశా ద్యదిచేద్బలాఢ్యతో
దీర్ఘాయుషః స్యుర్విపరీత మన్యథాః

లగ్నాధిపతి నవాంశలగ్నాధిపతి క్రమముగా అష్టమాధిపతిపతులకన్న బలవంతులైన పూర్ణాయువని శాస్త్రప్రమాణము. ఈ విధముననే చంద్రరాశ్యధిపతి చంద్రనవాంశరాశ్యధిపతులకన్న బలవంతులైన పూర్ణాయుర్దాయమని లేకున్న పూర్ణాయుర్దాయము గాదని భావింప వలెను. లగ్నాధిపతి శని, తదష్టమాధిపతి రవి. నవాంశలగ్నాధిపతి శని తదష్టమాధిపతి రవి. ఇందు శని బలవంతుడగుట విశదము గాన పూర్ణాయుర్దాయమధికెప్పవలెను. చంద్రరాశ్యనిగురువు తదష్టమాధిపతి రాశియందు చంద్రుడు. ఇందు గురువు బలయుతుడు. నవాంశయందు చంద్రరాశ్యధిపతి బుధుడు తదష్టమాధిపతి శని ఇందు శని బలవంతుడు. గాన పూర్ణాయుర్దాయము ప్రాప్తింపలేదు.

శ్లో॥ లగ్నేశ్వరాదతిబలీధనేశ్వరోసౌ
కేంద్రస్థితో నిధన రిఃఖగతైశ్చ
పాపైః
తస్యాయురల్ప మథవాయది మధ్య
మాయు
రుచ్ఛ్వాససంకటవశాత్పరమాయు
రేతత్

లగ్నాధిపతికన్న బలవంతుడగు అష్టమాధిపతి కేంద్రగతుడైనపుడు, పాపగ్రహములు అష్టమ, వ్యయములందున్న అల్పాయుర్దాయమని లేదా మధ్య మాయుర్దాయమని శాస్త్రప్రమాణము, ఒకవేళ పూర్ణాయుర్దాయము ప్రాప్తించినను ఈ జాతకులు జీవితమందు సుఖపడజాలరు. ఈ జాతకమందు అష్టమాధిపతి లగ్నాధిపతికంటే బలహీనుడై అపోక్లిమందున్నాడు. అష్టమభావమందు రాహువు, వ్యయమందు చంద్రుడున్నారు గాన ఇది మిశ్రమలక్షణ యుక్తమగుటచే పూర్ణాయుర్దాయమని చెప్పరాదు.

నవత్యుపరి శతానాం పూర్ణాయురోగ్యమని వరాహరవచనము అనగా 70సంవత్సరముల వరకు మధ్యమాయుర్దాయమని అనంతరము 71నుండి 100వరకు పూర్ణాయుర్దాయమని భావము. ఈ భావము పర్యాయిషిసమ్మతముగాదు. ఈ విషయమై వివిధములగు ఋషి వచనములను ఆయుర్భావమను రాశోవు గ్రంథమున వివరింపగలను. శుకజాతకమందు

శ్లో॥ చరాంశకస్థాః కవిమంద భౌమాః
స్థిరాంశకస్థపురవి దేవపూజ్యా
శేషేతు యుగ్మాంశక సంప్రయుక్తా దీర్ఘాయురస్మిన్ జనసేనృపాలః

పరాశరమతాను సారమున ఆయుర్దాయ నిర్ణయ క్రమము విచారింపగా లగ్న, అష్టమేశులు చరగృహములందున్న పూర్ణాయువని; లగ్నేశుడు చరమందు అష్టమేశుడు స్థిరమందున్న మధ్యమమని; స్థిరమందు లగ్నేశుడు ఉభయమందు అష్టమేశుడున్న పూర్ణాయువని అరమదుల లగ్నేశుడు చరమందు స్థిష్టమేశుడున్న మధ్యమని ఉభయమందు లగ్నేశుడు స్థిరమందు అష్టమేశుడున్న పూర్ణాయువని ఉభయమందు లగ్న అష్టమేశులున్న మధ్యమాయువని ప్రమాణము. ఈ జాతకమందు లగ్నేశుడు స్థిరమందు అష్టమేశుడు ఉభయమందున్నారు, గాన పూర్ణాయుర్దాయము ప్రాప్తించుట విశదము.

(సశేషము)

కథానిక:

మానవులు-మమతలు

ఈ గడప తొక్కటానికి వీలులేదు అయిపోయింది.... ఏవాళైతే నా మాటను భాతరు చేయకుండా కన్న తండ్రి అన్న గౌరవమయినా లేకపోయినప్పటికీ కనీసము పెద్దవాడన్న మర్యాదనైనా పాటించకుండా అసీదుకి పెళ్ళిచేసుకున్నాడో ఆక్షణంలోనే మన బాంధవ్యం అంతమయిపోయింది." అన్నారు గోవిందరావుగారు కన్నకూతురు సౌజన్యాదేవితో.

"నాన్నా తమరుచు ఇంతకోరం అరుగుతుందని తెలియదు. ధైర్యంగా నన్ను పెళ్ళిచేసుకున్నందుకు ధైర్యముగా ఎలుకో గలరనుకున్నా గానీ యిలా పిరికిపందలా తయారై తండ్రికి దాసోహం అంటూ నన్నిలా నట్టేట్లో వదిలిపోతారని కల కూడా అనుకోలేదు. కానీ యిలా మోసము జరిగిపోయింది నీమాట కాదన్నందుకు తగిన శాస్తి జరిగింది. పేమవివాహాల ఫలితం యిలా వుంటుంది కనీసం ఏకధలోనైనా చదివివుంటే యిలా చేసి వుండేదానివి కాదు....ఏంచేయను ....బాబర్న నన్నుక్షమించవా నాన్నా" అంటూ వాపోయింది సౌజన్యాదేవి. తల్లి లేని పిల్ల బొటబొట కారుస్తున్న కన్నీరు కార్యాలై ప్రవహించింది. ఆ కష్టాల కన్నీటిధారల్లో గోవిందరావు గారి పట్టుదలల పంచదారమూట కరిగిపోయింది. దయామూర్తిగా మారిన తండ్రిని ప్రశంసించుకుటూ ఇంట్లో ప్రవేశించింది సౌజన్యాదేవి.

ఆపూటకి ప్రత్యేకమైన విశేషాలు లేవు

రచన: కె.యస్.కె. వెంకటేశ్వర్లు

రాత్రి అయింది. సౌజన్యాదేవికి నిద్రపరిగా పట్టటం లేదు. రకరకాల ఆలోచనల తరంగాలు మనస్సుదంలో ఉవ్వెత్తుగా లేస్తున్నాయి. గతం ఒక్కసారి కళ్ళల్లో మెదిలింది. తనను భాస్కరం యింత అన్యాయం ఎందుకు చేశాడో ఊహించలేకపోతున్నదిసౌజన్యాదేవి. అబ్బఅప్పట్లో భాస్కరం ఎంత సహృదయుడు. కాలేజీలో ప్రతినాటకంలో తను నాయిక, ఆతను నాయకుడు. ఒకటిరెండు నాటకాల్లో కాలేజి భాస్కరు విలన్‌గా నటిస్తే తాను నాయికగా నటించలేకపోయింది. అంతటి ముద్దచేశాడు భాస్కరం ఆమె మనఃఫలకంపై డిబేట్లలో ఎంతో చమత్కారంగా సమయస్ఫూర్తిగా, మరుకుగా ప్రసంగించేవాడు. మంచి మాటకారి. అందగాడు. అన్నిమంచిలక్షణాలు సమపాళ్ళలో పోసి సమన్వయించి సృష్టింపబడ్డ భాస్కరం సకలవారిని మనోహరుడు కావటంలో ఆశ్చర్య లేదు. భాస్కరంతో పరిచయాన్ని సౌజన్యాదేవి ఎంతో అదృష్టంగా భావించుకుంది.

నిజానికి తనకెప్పుడూ డిబేట్లలో ద్వితీయ బహుమతి రావాలని. భాస్కరానికి మాత్రం ప్రథమ బహుమతి రావాలని కోరుకునేది సౌజన్యాదేవి. భాస్కరానికి కూడా సౌజన్యలో ఏదో ఆకర్షణ గోచరించింది. చక్కగా చిలిపిగా నవ్వే ఆమె వదనం అతనెంతో ఆశగా, ఆతురతతో దాహంతోచూస్తు, వెన్నెలమడుగులైన ఆమె కళ్ళను తదేకంగా ప్రశంసించుకుంటూ, ఆ గులాబి బుగ్గల ఎర్రదనాన్ని తను తిరుగుతున్న టమాటాల రంగుకు పోటీపెట్టుకుంటూ ఆ నల్లని తుమ్మెద రెక్కల శిరోజాల సౌందర్య సంపదతలుచుకుటూ, అందాలకు పాలిమేర అయిన ఆమె కట్టిన చీర మెచ్చుకుంటూ ఎన్నో తడాలను మధురతడాలుగా మార్చుకొనేవాడు భాస్కరం.

భాస్కరం, సౌజన్యా దేవుల పరిచయం ప్రణయంగామారి తత్ఫలితమైన పరిణయ ప్రయత్నాలకి దారితీయటం చాల తక్కువకాలంలోనే జరిగింది. అయితే పరిణయానికి చాలా అటంకాలు ఏర్పడ్డాయి. గోవిందరావుగారు పనేమిరా ఒప్పుకోలేదు. పేద వాయి- 8 నెలల తర్వాత మళ్ళీ ఇద్దు వివాహాలలో ఆయనకు బొత్తిగా నమ్మకంలేదు. పేమించి పెళ్ళిచేసుకోవటంకంటే. పెద్దలుచేసేపెళ్ళి అయితే రాత్రి ప్రేమించుకుటూ (కర్మ మగలో పడుకున్న తండ్రికికూడా విడమాత్రమేకునూ!) కాలక్షేపంచేస్తే ఆ పట్టలేదు అసలు ఏమయిందో కలతలు వివాహాలు దిగ్విజయంగా వుంటాయని గోవిందరావుగారి దృఢ విశ్వాసం. కాని సౌజన్యదేవి తండ్రితో తన సంగతి చెప్పింది తాను భాస్కరాన్నిపెళ్ళి ఎర్పాటుచేసుకోనన్నది. పిల్లనన్నాడు తండ్రి కాని అప్పటికి చాలా రోజులకితమే భాస్కరంతో గుప్పెడు మంగళసూత్రం కట్టించుకొన్నానన్నదికి చెప్పేసరికి గోవిందరావుగారు నిస్సహాయకత్వం ఇంట్లోంచి వెళ్ళిపొమ్మన్నారు సౌజన్యను. ఇంట్లోంచి వెళ్ళకుండా నీ పరిస్థితి నేను చక్కదిద్దుతాను!" అన్నారు.

సౌజన్యాదేవి నిరాశముగా వచ్చింది. "దారం తెగిపోయింది. తెగిన దారానికి ఎన్నివనులు చేసినా ముడి ముడిగానే ఉంటుంది తప్పక కలిసిపోయేగా నాన్నా" అంది.

"అసలు ఇంతకు ఏమయిందమ్మా! చెప్పు" అన్నాడు తండ్రి

సౌజన్య చెప్పటం ప్రారంభించింది. "నినునాన్న వాదీనగాధ. భాస్కరంతో వాళ్ళేదు వెళ్లాను. అక్కడ అయన స్నేహితుడయిన ప్రొఫెసర్ సిద్ధాంత్ తటస్థ పడ్డారు. ప్రొఫెసర్ సిద్ధాంత్ పెద్దజ్యోతిశాస్త్రవేత్త. అమెరికాలోని మిచిగాన్ విశ్వవిద్యాలయములో, ఎస్ట్రాలజీలో రిసెర్చి చేసి, థీసిస్ సమర్పించి డాక్టరేట్ పొందిన మహాపండితుడు ఆయనను అభివర్ణించేవారు రోజు ఆయనమాట వేదాక్షరమయిపోయింది మావారికి అదేమి భర్మమోకాని సిద్ధాంతి తారస పడ్డ పుటినుండి నాతో సరిగ్గా మాట్లాడటం మానేశారు. నాకు ఆయన్ను నవ్వు వన్న తండ్రిమాటలు వేదాక్షరాలయి

(మిగతా 5 పేజీలో)

టెండర్ నోటీసు

ఈ దిగువ నుదాహరించిన సామాన్లు కొనుగోలు నిమిత్తం స్పెషల్ గ్రేడు బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు వరరామచంద్రపురం వారి చేది 24-2-66 లోపులో టెండర్లు కోరబడుచున్నవి.

1. మధ్యాహ్న భోజన పరికరములు.
2. పాఠశాలలకు ఆట పరికరములు.
3. యువజన సంఘాలకు పరికరములు.
4. మహిళా మండలి పరికరములు.
5. బాల బాలికల దుస్తులు.
6. పిల్లల గ్రంథాలయ పుస్తకములు.
7. గ్రంథాలయ పుస్తకములు.
8. బోధనోపకరణములు (Teaching guides)
9. నల్ల బల్లలు (Black Boards)
10. పాఠశాలల సైన్ బోర్డులు.
11. పాఠశాలలకు ఫర్నిచరు.
12. కుట్టుపని పరికరములు.
13. బాల్వాడి పరికరములు.

సదరు వివరములు ఆఫీసుపనిచేయు వేళలందు పై నుదాహరించిన తేదీలోపున సప్లయిచేయువారు తెలుసుకొనగలరు. ది 24-2-66న టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును, టెండర్లను ఆమోదించుటకు మరియు నిరాకరించుటకు కింది అధికారి సర్వాధికారములు కల్గియుండును.

సం॥ స్పెషల్ గ్రేడ్ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్
పంచాయతీ సమితి, వరరామచంద్రపురం.

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదిలేహ్యము

లోహభస్మ సిందూరము 40రోజులకు, రూ19-60

మేహపొడ, సుఖవ్యాధులదేకలుగుబగ్గ, మచ్చుచమాస్వేదక్షయముఉబ్బరపరచిబిలము, నరములపటుత్వము, స్వప్నకలిగించు, స్త్రీలఋతుబాధలు నెప్పి, నష్టసంతానము మాన్పి, సంతానముకలిగించును.

పొన్నాడ గోపాలకృష్ణమూర్తి
మేనేజింగ్ ప్రొపైయిటర్
శ్రీభుజంగరాయవైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరిజిల్లా.

1-1-1966 నుంచి ధరలు మారినవి

వారఫలాలు

శ్రీమదాచార్య రఘునాథచక్రవర్తి

20-2-1966 ఆదివారము నుంచి 26-2-1966 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో గురు, రాహువులు-వృశ్చికములో కేతువు-మకరములో శుక్రుడు-కుంభములోరవి, బుధ, శని, కుజులు-కుంభ, మీన, మేషములలో చంద్రుడునుసంచరించెదరు.

మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము ప్రమోదములో ప్రారంభమై సుఖాంతమగును. జయప్రదమైన కాలము సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. లాభము ఇనుమడించి యుంటుంది. ఆరోగ్యము కాగుంటుంది. కాని వాని, కలహము, అవమానము సంప్రాప్తమవుతుంది. అశ్విని-20 వరకు మిత్రజన సల్లాపము 21 నుంచి మిత్రజన సహాయము, 24 ఇష్టమిత్రగోష్ఠి మంద వ్యవహారములు. భరణి-20 వరకు వంచకులై నమిత్రుల వల్ల మోసము 21 నుంచి స్వాధికారాభివృద్ధి. 20 ఇష్టమిత్రగోష్ఠి చిత్త వార్తలను వినుట, 24 బంధుదర్శనము మృగుమధుర పదార్థ భక్షణము, కృత్తిక-20 వరకు ఆత్మబంధు వైరస్యము 21 నుంచి మిత్రజన సల్లాపము. 20 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము ఇష్టమిత్ర గోష్ఠి అకాల భోజనము 26 ఇష్టమిత్ర గోష్ఠి ఉల్లాసము.

వృషభం

కృత్తిక, 2 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. స్త్రీలాభము సరుకూరగుతుంది. కాని వైరము, ఇనుమడించిన భీతి, విరక్తి, ధన నాశము సంప్రాప్తమవుతుంది 20,21,22 తేదీలు మంచివి. రోహిణి-20 వరకు ప్రాణమిత్ర వైరమ్యము 21 నుంచి వంచకులైనమిత్రుల వల్ల మోసము. 20 బంధు దర్శనము నష్ట వ్యవహారములో ఆలోచన. 21 ఇష్టమిత్ర గోష్ఠి అన్య సహాయాపేక్ష, 5 బంధు దర్శనము వాటకములు ఏమాలు చూపుట, మృగశిర-20 వరకు ధన విషయమై ప్రయత్నము 21 నుంచి కించిద్ధనలాభము. 21 బంధు దర్శనము ధనలాభము. ఇష్టమిత్ర గోష్ఠి సాహస కార్యారంభము. 26 ఇష్టమిత్ర గోష్ఠి చిత్త సన్నద్ధారణ.

మిథునం

మృగశిర 3, 4 పాదములు. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంతోష ప్రదమైనకాలము కాని హాని, భీతి, దరిద్రదశ, దుఃఖము కుటుంబ అరిష్టము. విడువని వ్యయము కార్య విఘ్నములు సంప్రాప్తమవుతాయి. 22,23,24 తేదీలు మంచివి. ఆర్ద్ర-20 వరకు నూతన వ్యాపార ప్రయత్నము 21 నుంచి యత్నీకృత కార్యాలవ్యయము 21 బంధు దర్శనము శాస్త్ర ప్రవచనము. 22 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము 26 బంధు దర్శనము మానసోల్లాసము. పునర్వసు-20 వరకు ఆకస్మిక రాజ సన్మానము 21 నుంచి ధన విషయమై ప్రయత్నము. 22 బంధు దర్శనము అప్రియ వార్తా శ్రవణము, ఇష్టమిత్ర గోష్ఠి ఉత్సాహము.

కర్కాటకము

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది సంతోష ప్రదమైన కాలము- లాభము ఇనుమడించియుంటుంది- కాని భీతి, దుఃఖము, ఆరోగ్యము ఇనుమడించిన శ్లేష సంప్రాప్తమవుతాయి- 25, 26 తేదీలు మంచివి. పుష్యమి-20 వరకు మిత్రజన సహాయము 21 నుంచి నూతన వ్యాపార ప్రయత్నము. 22 బంధు దర్శనము అనవసర ప్రవసంగములు. 23 ఇష్టమిత్రగోష్ఠి మనోనైక్యము. ఆశ్లేష-20 వరకు నూతన కార్య నిర్మాణము 21 నుంచి ఆకస్మిక రాజ సన్మానము. 28 బంధు దర్శనము చంచల మనస్సు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈవారము లాభముతో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. ఈరాశికి ఒక్క గ్రహ మూ కాగాలేదు. విరోధము, కలహము, దండుగలు, అనారోగ్యము, శ్లేష్మము, హాని, ధననష్టము, వ్యసనము సంప్రాప్తమవుతాయి. 20,21,22 తేదీలు మంచివి. మఘ-20 వరకు ప్రయత్నముతో కార్య సాధనము 21నుంచి యత్నీకృత కార్య సాధనము, 24 ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల వలన శ్రమ, పుబ్బ-20 వరకు ఆకస్మిక ధనవ్యయము, 21నుంచి నూతన కార్య నిర్మాణము. 26 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి 24 బంధుదర్శనము నక్షత్రాశ్రవణము, ఉత్తర-20వరకు విచిత్ర వస్తులాభము. 21 నుంచి ప్రయత్న

గోలకొండ గ్రంథాలయము

అడపిల్లల పెళ్ళిళ్లు, తలితండ్రుల అగచాట్లు

రచన: శ్రీ కె. వి. యస్. నూర్యనారాయణరాజు

పు: 120 వెల: రూ. 2

పాఠకులకు, వివరములకు: స్నేహలతా వరకట్న నిషేధ సంఘం 2-1-402: నల్లకుంట హైదరాబాద్-20

పేద-సహచర్యంకోసం శాకుంతలం డబ్బుకోసం వాణిజ్య తంతుగా పర్వదిన వివాహాలు ఆంధ్రదేశంలోని సాంఘిక జీవితంలో డబ్బు దాహాన్ని వ్యక్తి సంస్కారంలోని కుళ్ళుని "వరకట్నం" రూపంలో స్పష్టంగా లోకానికి ఎత్తిచూపెడుతున్నాయి.

ఈనాటికి శాస్త్రీయంగా పురోగమిస్తున్న సమకాలీన జీవితంలో కూడా శాస్త్రీయ రంగాలలో పేరు గడిస్తున్న అంధులు ఆ వైజ్ఞానిక ప్రయోగాలను ప్రయోగశాల, పస్తకాలవరకు మాత్రమే మినాహించి ఆచరణలో మళ్ళీ కొన్నివందల శతాబ్దాల వెనక్కు తిరిగి జీవించడం మన వాళ్ల కుటుంబ జీవితాల కానిసత్యం-స్వాస్థ్యం ఇంకా ఎంతగా వేళ్ళుపాతుకొనివుందో నేడు అందరికీ అనుభవ యోగ్యమే.

"వరకట్నం" ఇవ్వడం,పుచ్చుకోడం దురాచారమని,అమానుషమనినాసరం వచ్చినా, మనుషులు అంగీకరించిన ఆ మనుష్యులే నేటికీ వరకట్నంలేనిది వివాహాలు జరిపించడంలేదు. మన సమాజంలోవున్నంత మిథ్యా, కృత్రిమ పరస్పర మోసాలు ప్రతుకులు మరే ఇతర సమాజాలో కనవడవు.

ఈ సమాజంలో సంస్కర్తలు జన్మించి ఈ దురాచారాలను రూపమాపడానికి జీవితాంతం ఈ మోసపు వంకుటలతో పోరాడారు. అయినా నేటికి 21వ శతాబ్దం ప్రవేశిస్తున్నా ఈ పనులు "ఆడపిల్లను" ఒక దృష్టితో "మగవాణ్ని" మరో దృష్టితో చూడడం సర్వసాధారణమైపోయింది. ప్రతి పునుముడు ఒక తల్లికి జన్మించి తనకు కాలోయే సంతానానికి మాతృత్వం వహించే మరో తల్లికి డబ్బు ద్వారా విలువకడుతున్నాడు ఈ పురుషులు తమ కుటుంబాల్లో ఈ డబ్బుతో కొలిచే జీవులను మాత్రమే పోషించి ఆలాంటి సమాజాన్ని నిర్మిస్తునారు. ఆతరాత అస్వార్థాలు తమ సర్వస్వాన్ని బలి చేస్తుంటే వారు గోలపెడుతుండడం వారి మూర్ఖత్వానికి ప్రత్యక్ష ఫలితం.

ఈ దురాచారానికి మూర్ఖత్వానికి మనసారా తనవపడి ఈ పుస్తకాన్ని రచించిన శ్రీ కె. వి. యస్. సూర్యనారాయణరాజుగారు ప్రశంసనీయులే కాకుండా ప్రయోజనాత్మకమైన సాహిత్యం ద్వారా తెలుగు సాహిత్యానికి సేవచేస్తున్నవారు సహృదయులు.

స్నేహలతా వరకట్న నిషేధ సంఘం కార్యదర్శి "మామాట"లో నేటి సాహిత్యాన్ని విమర్శిస్తూ చెప్పిన మాటలు మెదడువున్న ప్రతి రచయితలూ ఆలోచించవలసినవి-"సాహిత్యం ఎంత అభివృద్ధి చెందుతున్న సమాజపై అది ముద్రించగల ప్రభావాలపై దాని ఔన్నత్యం ఆధారపడి వుంటుంది. నేటి చాలామంది రచయితలు, వారి వ్యాసాలలోగాని, నవలలోగాని, ఇతర ప్రతియలలోగాని వెలిబుచ్చుతున్న అదర్శాలు వారి నిత్యజీవిత నడవడికి దూరంగా వుండటము చాలా గర్హనీయము- తన రచనలలో వరకట్న నిషేధము గూర్చి హృదయ విదారకముగా చిత్రించిన రచయితే తనఎంతవరకు దీనికిబద్ధుడు అవుతున్నాడు అని ఆలోచిస్తే, కథా వస్తువువరకు గుర్తింపేగాని జీవితాచరణగా స్వీకరించలేకపోతున్నాడు. ఇది నిజంగా ,యువ రచయితా లోకానికి తీరనిమచ్చ.

ఈ పుస్తకంలో శ్రీ రాజుగారు వివిధ శిక్షితుల క్రింద ఉపశిక్షితుల అంతర్గతంగా సంధియుగపు సమస్యలు, సమాజ పరిస్థితులనుంచి యువతీ యువకులకు పిలుపుదాకా తమ ఆవేదనతో పరిశవించారు. ఆడపిల్లల పెళ్ళిళ్లు తల్లితండ్రులకు ఎలా పాషాణాంతకమవుతున్నాయో ప్రతికలవార్తలను ఉటంకిస్తూ వాస్తవికంగా చిత్రించి సమాజ దురావస్థను ప్రతిబింబించారు.

ప్రవాసాంధ్ర

(త్రైమాస పత్రిక)

ప్రచురణ: సాత్పురా ప్రవాసాంధ్ర సంఘం బైతూల్ (మధ్య ప్రదేశ్)

పు: 82 వెల: 0-50

భారతదేశంలో పలుమూలలకు ప్రచారంలో వివిధ దేశాలకు వలసపోయి తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకున్న ఆంధ్రుల గురించి ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగువాళ్ళకు వివరించి చెబుతున్న పత్రిక "ప్రవాసాంధ్ర".

మధ్యప్రదేశ్‌లోని బైతూల్‌లో వున్న సాత్పురా ప్రవాసాంధ్ర సంఘం వారు ప్రచురించిన ప్రారంభ సంచిక విశ్వావసు సంక్రాంతిన తెలుపబడిన ఈ త్రయిమాసిక పత్రికకు గౌరవ సంపాదకులు శ్రీ పి. రామకృష్ణంరాజు సంపాదకురాలు: శ్రీమతి పి. వర్ధనరాజు.

నిన్నమొన్నటి వరకు భర్మశాలిత ఈరోజువరకు ఉత్తర భారతంలోని ప్రజలు ఆంధ్రులను మ్రదాసీలుగా భావిస్తున్నారు. 'మ్రదాసీ'లనే పిలుస్తున్నారు. ఆయా ప్రాంతాలలో స్థిరపడిన ఆంధ్రులలో యెవరో ఒకరు "మైను దాసీ నహిహూం" అని పలుకరించవచ్చు, కాని మూక ఉమ్మడిగా "హమ్ మ్రదాసీన హైహైం" అని "చేయెత్తి జైకొట్టు తెలుగోడా" అని ఉత్తర భారతీయుల అపోహను తొలిగించవలసిన అవసరం ఇప్పటికయినా ప్రవాసాంధ్రులు గుర్తించినందుకు అభినందనీయులు. ఆంధ్రప్రదేశ్‌కు అవల దాదాపు ఒక కోటిమంది తెలుగోళ్ళు చెదురు ముదురుగా అంత పెద్ద సంఖ్యలో నివసిస్తున్నారనే సమాచారం కలముగానే తెలుగోళ్లకు ఆశ్చర్యాన్ని గొలుపుతుంది.

"నాకు తెలిసిన తెలుగువాలా"అని శ్రీ కృష్ణకాంత్ సుల్‌పోలో తాజా హిందీవాలా హోదాలో తెలుగువాణి దక్షిణ పంజాబీగా, స్వభావం ప్రవర్తన దృష్ట్యా అభివర్ణిస్తున్నారంటే, అది ఆయన తెలుగువాళ్ళల్లో దూకుడుతనాన్ని, మంచితనాన్ని మాని మాత్రమే.

ఈ పత్రిక దక్షిణాఫ్రికా, మలేషియాలోని ఆంధ్ర సంఘాల కార్యకలాపాలను తెలుపుతూవుంది. నిర్వాహకులు అభిలషించినట్లే దీనివిధి విశ్వవిధి వ్యాప్తమయి తెలుగువాడి రూపాన్ని తెలుగు నీడలలో చూపుతుందని ఆశిస్తున్నాము వీరి వ్యయప్రయాసలకు సత్ఫలితాలు వుంటాయనే నమ్మకం.

ఆంధ్ర ప్రదేశ్ నిర్మాతలు

రచన శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్

ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి గార్ల గురించి మాజీ మేయర్, ప్రస్తుత నగర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్ తమకు వున్న ఆదర భావంతో వీరిద్దర్ని "ఆంధ్ర ప్రదేశ్ నిర్మాతలుగా" అభివర్ణిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. 52 పుటల పుస్తకములో ఈ పుస్తకంగూర్చి వివిధ నాయకుల అభిప్రాయాలు 20 పుటలను ఆక్రమించాయి. ఇంగ్లీషు పుస్తకాని తెలుగు పేజ శ్రీ సోలవరపు రామ ప్రభాకర్ చేశారు.

రాండమ్ థాట్సు

ఆన్‌ది ఇండో- పాక్ కాన్ ఫ్లిక్టు

రచన: శ్రీ వేద్ ప్రకాశ్ దుసాజ్.

భారత-పాక్ సంఘర్షణ సందర్భములో తమకు కలిగిన వివిధ భావాలను శ్రీ దుసాజ్‌గారు ఈ పుస్తకములో వెలిబుచ్చారు ఇంగ్లీషులో కవిత, వ్యాసం మొదలయిన ప్రతియలలో ఈ భావాలు కనవడతాయి. 68 పేజీల పుస్తకములోని 20 పేజీలలో నాయకుల అభిప్రాయాలు వున్నాయి. శ్రీ మెహదీనవాజ్ జంగ్ పీఠిక వ్రాశారు. ఈ పుస్తకాన్ని అజ్ఞాత భారతపైనికులకు అంకితమివ్వడం ప్రశంసనీయం.

కెప్టెన్ విజయరఘునందన్ జీవిత చరిత్ర

(బుర్రకథ)

రచన: శ్రీ సి. హెచ్. రాజలింగం

పు: 16 వెల 0-50

ప్రతులకు; రచయిత పేర

సిరిసిల్లా: జి. కరీంనగర్

"పైదాబాదు అమరవీరుడు కెప్టెన్ విజయరఘునందన్ జీవిత చరిత్ర" శ్రీ సి. హెచ్. రాజలింగం బుర్రకథగా రచించారు ఇది మనోజ్జ్వల యుద్ధారంభం ఇది ప్రజాధిపత్య సంరంభం మాతృదేశ రక్షణకయి కదలిపోంగిన వాడా-కదలలేనివాడా ఓ మనోజ్వల విజేతా- విజయ రఘునందన్!

చంద్రుని కథ

భూలోక వాసులను చంద్రుడు ఎంత కాలముగానో ఆకర్షిస్తున్నాడు. చంద్రుని గురించి ప్రాచీనన్ని అద్భుతమైన కవిత్వాలూ, కథలూ, పురాణాలూ, మరే ఇతర గ్రహాన్ని గురించి వారు వ్రాయలేదు. చంద్రుని గురించి అనేక మూఢ నమ్మకాలు కూడా మానవులలో ప్రబలాయి. అందుచేత సౌర కుటుంబాన్ని గురించి మానవుడు జరిపే పరిశోధనలలో అతని దృష్టి మొట్టమొదట చంద్రునిమీద కేంద్రీకరింపబడటములో ఆశ్చర్యము లేదు.

అటోమేటిక్ రోదసీ కేంద్రాల సహాయముతో చంద్రుని గురించిన పరిశోధన, 1 5 లో సోవియట్ యూనియన్ విజయవంతముగా ఎగురవేసిన మొదటి "లూనిక్"తో ప్రారంభమైంది. ఆ తరువాత ఆ పరిశోధన ఇంకా కొనసాగింపబడింది. విశ్వగోళాలలో మానవుడు మొట్టమొదట చంద్రగోళంమీదనే అడుగుపెడతాడని నేడు మనము గట్టిగా చెప్పవచ్చు. అయితే అది ఎప్పుడు జరుగుతుంది? అద్యతన భావిలోనే జరుగుతుంది. రోదసీ యాత్రికులూ, శాస్త్రజ్ఞులూ జరిపే ఆ ఆకర్షణీయమైన రోదసీయాత్రకు ముందు, చంద్ర మండల స్వభావాన్ని గురించి సర్వతోముఖమైన పరిశీలన జరగవలసి వుంది.

అయితే నేడు అవసరమైన శాస్త్రజ్ఞులు జరుపుతూన్న పరిశీలనలు ఏమిటి? వారికి ఎదురయ్యే సమస్య లేమిటి? వాటిని వారెలా పరిష్కరించదలచారు?

చంద్ర మండల పరిశోధనలో మూడు ప్రధాన సమస్యలున్నాయని చెప్పవచ్చు. అందులో మొదటిది, చంద్రుని భౌగోళికలక్షణాలు, శిలలు, బరువు, భూమి చుట్టు పరిభ్రమించే వేగాన్ని స్పష్టంగా నిర్ణయించడం.

రెండవది చంద్రమండలము మీద నున్న భౌతిక పరిస్థితులు, దాని ఉపరితలంమీద, అంతరాళములోనుండే ఉష్ణోగ్రతలను తెలుసుకోడం, వాతావరణపు సాంద్రత అక్కడవుండే శిలల స్వభావం వాటికి భౌతికస్థితి మొదలైనవాటిని నిర్ణయించడం.

మూడవది: చంద్ర మండలపు ఉపరితలంయొక్క పుట్టుపూర్వోత్తరాలను ప్రత్యేకించి "సముద్రాలు" "ఖండాలు" అనబడే నల్లని, తెల్లని మండలాలు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకోడం.

చంద్రుడు భూమి చుట్టు ఎంత వేగంతో తిరుగుతున్నాడో ఇప్పుడు బాగా పరీక్షించబడింది. ఆ పరిభ్రమణ చాలా చిక్కులతో కూడివుదనీ అయినప్పటికీ ఒక క్రమానుసారముగా జరుగుతోందని తెలిసింది. చంద్రుని పుట్టుకను గురించి అనేక సిద్ధాంతాలున్నాయి. తగినంతగా సమాచారము తెలియనందువల్ల వాటిలో ఏది సరియైనదో తేల్చకుండా వున్నాము.

చంద్రమండలములోని "సముద్రాలు" "ఖండాలు" "పర్వతాలు" మొదలైనవి ఎలా ఏర్పడ్డాయనే విషయానికి సంబంధించిన సిద్ధాంతాలు వాస్తవిక ప్రాతిపదికలమీదనే ఆధారపడి వున్నాయని చెప్పదలచాను. చాలా సంవత్సరాలుగా దీనిని గురించి రెండు భిన్నమైన వాదాలున్నాయి. ఒకటి ఉల్కల సిద్ధాంతము. రెండవది అగ్నిపర్వత సిద్ధాంతము. చంద్రమండలం మీద వాతావరణము అసలు లేదు గనుక, కొన్ని లక్షల సంవత్సరాలుగా దానికి ఉల్కాపాత ప్రమాదము సంభవిస్తోందని దాని మూలముగా పడే ఉల్కా పదార్థాలు చంద్రమండలము మీద వెదజల్లబడిందనీ, అది రనక సమరూపంలో పడివుంటే చంద్రుని ఉపరితలము మీద యీపాటికి సెంటీమీటరు దళసరిగల పొరలు ఏర్పడి వుండేదని ఉల్కా సిద్ధాంతవాదుల అభిప్రాయము.

అగ్ని పర్వత సిద్ధాంతవాదులు చెప్పేది ఏమంటే, చాలా కాలము క్రితము సంభవించిన అగ్ని పర్వతాల పేళ్లులు మూలముగానే అవన్నీ ఏర్పడ్డాయి. ఈ ఆరువుతిలోనూ ఎవరు చెప్పేది పరిపూర్ణమైనది? ఈ రెండు సిద్ధాంతాలలోనూ దేనినీ ధ్రువపర్చే సమాచారము మనకేదీ లభించలేదనే చెప్పవలసి వుంటుంది. కాలమే ఆ నిర్ణయము చేయవలసి వుంది.

చంద్రునిమీద గాలిలేదని మన శాస్త్రజ్ఞులు తెలుసుకున్నారు. ఇక్కడ వుండే వాతావరణపు సాంద్రతతో అతుకోట్ల వంతుకంటె తక్కువే వుంటుంది. అందుచేతనే చంద్ర మండలపు రాత్రింబగళ్ళ ఉష్ణోగ్రతలలో చాలా వ్యత్యాసము వుంటుంది.

చంద్ర మండలములో పగలు 15రోజులు, రాత్రి 15 రోజులు చొప్పున వుంటాయి.

రేడియో పరిశీలనల ఫలితాలు, చంద్ర మండలములోని "సముద్రాలు" "ఖండాలు" రసాయనికముగా ఒకే మాదిరి పదార్థాలతో ఏర్పడివున్నాయనే భావాన్ని ధ్రువపరుస్తున్నాయి. ఉదాహరణకు చంద్రునిపై పొర సర్వత్రా .5 మీటర్ల దళసరి కలిగివున్నదని, ఆ లోతులలోదానిలక్షణాలలో తేడాలు కనబడటములేదు అయితే ఆ పదార్థము ఏమిటి? అది దుమ్మా, లేక ఫ్యూమిస్ లాంటి సూక్ష్మ రంధ్రాలుగల పదార్థమా? నేనూ, నా సహచరులూ కూడ, చంద్ర మండలము మీదనున్న పదార్థము ఎక్కువగా, అగ్నిపర్వతపు బూడిద, దాని శాలూకు చిన్న రాతి ముక్కలు, ఒకరకపు నల్లనిదనును రాళ్ళతోనూ కలిసి వుందనే నిర్ణయానికి వచ్చాము-

అదృష్టవశాత్తూ మేము చంద్రమండలపు పైపొరలో 3-4 సెంటిమీటర్ల మందము వరకూ వున్న పదార్థములో కొన్ని కొత్త లక్షణాలున్నట్టు కనిపెట్టాము-దానికి క్రిందనున్న పొరకంటె యీ పైపొరకు విద్యుత్ వాహకశక్తి ఒక టన్నర, రెండురెట్లు ఎక్కువవుందని తెలిసింది-తత్ఫలితముగా, రసాయనిక కూర్పులోనూ అణిజ సమ్మేళనములోనూ కూడా వాటి మధ్య వ్యత్యాసము వుంది ఈ పొరకున్న విద్యుత్ వాహక శక్తి రాతిఉల్కలలోని పదార్థముతో సమానముగా వుంటుంది-ఇదంతా, చంద్ర మండలము మీది పైపొరపై ఉల్కా పాతాల ప్రభావము ఎక్కువగా వుందనే సిద్ధాంతాన్ని బలపరుస్తుంది-ఆ పదార్థపు స్వభావము ఏమిటి? దాని రసాయనిక కూర్పు ఏమిటి? చంద్రుని పైపొర ఏయే అణిజాలతో ఏర్పడింది- (రేపటి చూడుడు)

నీజ్యోతి వెలిగింది- యింటింట వెలసింది"

అని రచయిత ఆవేశముతో గానం చేస్తూ ఒక అమర వీరుడికి జోహార్లు అర్పించారు.

పాక్ దురాక్రమణ సందర్భములో కాశ్మీర్‌లో పోరాడుతూ వీరమరణం పొందిన కెప్టెన్ విజయ రఘునందన్ దేశానికి విజయానందాన్ని సమకూర్చడానికి భారతవీరుల పేరు చిరస్థాయి చేసిపోయాడు.

అందులో తెలంగాణాలోని కరీంనగర్ జిల్లా సిరిసిల్లా తాలూకాలోనాలా గ్రామానికి చెందిన ఈ యువకుడ్ని స్మరించి తెలంగాణాలోని కోటి గుండెలు గర్విస్తున్న విధానికి ప్రతీకగా రచయిత జానపద గేయ రీతులలోని బుర్రకథలో కెప్టెన్ రఘునందన్ జీవితాన్ని విరచన ప్రధానముగా రచించారు.

స్వీకారం

భూములు- పంటలు

పాలిట్రి

హోం సైన్సు

ప్లాంటు ప్రొటెక్షను

ఫ్రూట్సు అండ్ వెజిటెబుల్స్

పై అయిదు పాఠ్యముల ప్రచురణ.

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. విస్తృత విద్యాశాఖ, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్

వెంకటేశ్వరా.

రచన: శ్రీ బూరెల సత్యనారాయణ మూర్తి.

వెల: 1 రూపాయి.

ప్రాప్తి స్థానం: రామమోహన బుక్ డిపో. హైదరాబాదు, నిజాం హైదరాబాదు.

మన విద్యార్థులను చూచి మనం గర్విస్తున్నాం. దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని వారికి తెలుసు. వారు తమ పాత్రను నిర్వహించడానికి త్వరపడ్డారు. ఎన్.సి.సి.లో చేరి రక్త దానమును చేస్తామని ముందుకు వచ్చారు. దేశరక్షణ కార్యములలో పాల్గొని దేశరక్షణ నిధికి విరాళాలు పోగు చెయ్యడానికి సహాయపడ్డారు. ఇన్ని పనులు చేస్తున్నప్పటికి తమ చదువును అశ్రద్ధ చేయలేదు. ఎందుకంటే దేశానికి తమ శక్తి సామర్థ్యములు అవసరమని వారికి తెలుసు. అవును నిజమే. మన విద్యార్థులు దేశానికి సేవ చేస్తున్నారు. మీరు చేస్తున్నారా?

భారత దేశం ఒక్కటే
భారత ప్రజలు ఒక్కటే

DA 66/F11

7వ వారం

సువర్ణా ఫిల్మ్స్:

"ఆట బొమ్మలు"

(తెలుగు)

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: కోదండపాణి

తా: ఎస్. వి. రంగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దీపక్-హైదరాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-80

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

—ఎస్. ఎస్. ఎ. పి.

నేడే చూడండి

కలర్ ఫిల్మ్స్ 102 నిముషాలు

మైనగాళ్లకు మైనగాడు

శ్రీ శ్రీపతి ఆర్ట్ సుందరం, డైరెక్ట్ ఎడిటింగ్

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ నిజాం హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్ అనిల్ ప్రసాద్ ఎంటర్ ప్రైజెస్

-విడుదల నవయుగ

20 సోమవారం నుండి 28 గురువారం వరకు

ప్రతిరోజు మార్నింగ్ షో 10-30 గంటలకు

ప్రత్యేక వారి:

దొంగలున్నారు జాగ్రత్త

తా: అగ్గయ్య, గుమ్మడి, జి. వరలక్ష్మి, గిరిజ, రమణారెడ్డి

ప్రభాత్-హైదరాబాద్

నేడు

ఉదయం ప్రత్యేక ఆట:

వీర సామ్రాజ్యం

తా: వైజయంతిమాల, బి. సరోజాదేవి, తెమిసిగణేశ్, యస్. వి. రంగారావు వగైరా.

రాజేశ్వర్ టాకీస్

నిజాం హైదరాబాద్

నేడే చూడండి:

రీగల్ - హైదరాబాద్

జయభేరి పిక్చర్స్:

ప్రచండ భైరవి

దర్శకత్వం: సి. ఎస్. రావు

సంగీతం: పెండ్యాల

తా: శాంతారావు, రాజనాల, కాంతయ్య, రాజసులోచన, వాసంతి.

ఆటలు: 2-30, 6-15, 9-30

నేడే చూడండి!

పద్మశ్రీ పిక్చర్స్:

ప్రేమించి చూడు

తా: నాగేశ్వరరావు, రాజశ్రీ, శాంచన.

దర్శకత్వం: పి. పుల్లయ్య

రాహత్ - ముషీరాబాద్

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

-శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

27 వ గొప్ప వారం

రామానంద్ సాగర్ వారి.

* ఆర్జూ *

(ఈస్ట్‌మన్ కలర్)

రచన, నిర్మాత దర్శకత్వం: రామానంద్ సాగర్

సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేంద్రకుమార్, సాధన, ఫిరోజ్, నాజిమ, మహమూద్, నజీర్ హుసేన్, ధుమల్, నాజాపాల్సికర్, మలిక్.

జమ్‌ఖండ్-(వర్కండిషన్డు, హైదరాబాద్)

ప్రతిరోజు 8 ఆటలు: 2-30, 6-00, 9-30



—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

5వ మహత్తర వారం

జీరాఫీలు, జీబ్రాల పోరాటం చూడండి....

ఆఫ్రికా అడవులలో మనపులేనుగులు, సింహములు, ఇతర క్రూరమృగముల సహజజీవనాన్ని తిలకించండి.

ది డ్రమ్స్ ఆఫ్ డెస్టినీ

(ఈస్ట్‌మన్ కలర్)

లిబర్టీ- (అమీర్‌పేట్, హైదరాబాద్)

రోజు 8 ఆటలు: 8-30, 6-30, 9-30

నైజామ్, బ్రాంచీలోని థియేటర్ల బుకింగ్‌కు సంప్రదించండి:

శ్రీ బాలాజీ పిక్చర్స్, 5-రాష్ట్రపతిరోడ్, నిజాం హైదరాబాద్.

మానవులు-మమతలు

(8వ పేజీ తరువాయి)

మూనే పరిచయం చేశారు మొదట్లో. కాని తరువాతే ఇక నన్ను పలుకరించటం కూడా మానేశారు. నేనుసిద్ధాంతిగారితో పరిచయం చేయబడేటప్పుడు ఏమన్నా తన్నుగా ప్రవర్తించేనేమోనని నా ప్రవర్తనను అనేక సార్లు విమర్శన లోకనం చేసుకున్నాను. నా కలాటిదేమీ గోచరించ లేదు. భాస్కరం అలా యెందుకు మారిపోయాడో అర్థము కాలేదు ఒకనాడు నేను నిద్రపోతుండ్లేదు. ఆయన కట్టిన మంగళ సూత్రాన్ని ఆయనే లాగేయటానికి ప్రవర్తించారు. నాకు చాలా భయవేసింది అనుకున ప్రవర్తన ఏమీ అర్థంకావటంలేదు. ఏమిటియాంలో అర్థమయ్యేదికాదు తరువాత అసలు కొన్నాళ్లు యింటికి రావటమే మానేశారు. బహుశా ఆ సిద్ధాంతి ఆయనకు ఏవయిన చెడు అలవాట్లు నేర్పివుంటాడని ఎవరయినా పరాయి స్త్రీతో సంబంధము కూడా ఏర్పాటుచేశాడేమోనని అనుమానము కూడా ఎక్కువయింది. రోజూనన్ను వెళ్ళిపొమ్మని, మనపెళ్ళి రద్దు చేసుకొమ్మని, నేనంటే ఇష్టంలేదని, అయిన వివాహం ఊరికే తమాషాగా బొమ్మల పెళ్ళిలా జరిగిందని, పెద్దల సమక్షములో జరుగలేదని, మంత్రాలులేవని కేవలం ఏదో పనుపుకాడు కట్టానని కాబట్టి జరిగింది అసలు పెళ్ళేకాదని భావించి ఎవరి దారిన వాళ్ళం విడిపోదామని ఇలా ఇష్టంవచ్చినట్లు మాట్లాడేవారు. ఒకవాడు చాలా ఘోరం జరిగిపోయింది". అంది విట్టూర్చి కాస్తాగాలి పీలుస్తూ సౌజన్యాదేవి'

గోవిందరావుగారు కాస్తా దగ్గరకు జరిగి మరీ శ్రద్ధగా వింటున్నారు.

సౌజన్యాదేవి మరల చెప్పటము ప్రారంభించింది.

"ఆనాడు నేను నిద్రపోతున్నాను. బహుశా ఆ నిద్రలోనే అనుకుంటా నా మంగళ సూత్రం కాస్తా కత్తిరించుకొని వెళ్ళిపోయారుగాడు భాస్కరం. ప్రక్కన ఈ వుత్తరము వానిపెట్టి వెళ్ళిపోయాడు". అంటూ దిండుకింద ఉన్న వుత్తరం తీసి తండ్రికి ఇచ్చింది సౌజన్యాదేవి.

గోవిందరావుగారు ఉత్తరం చదవటము ప్రారంభించేరు.

"సౌజన్యాదేవీ! ఈ క్షణమునుండి నీకు నాకు సంబంధంలేదు. ఏదో యవ్వనోద్రేకంలో తమాషాగా, కేవలం చిన్నపిల్లల ఆటలాగా. బొమ్మల పెళ్ళిలాగా ఆ గుళ్లో ఆ పనుపు కాడును నీ మెళ్లో కట్టాను. అది మంత్రయుక్తమైన-వేదోక్తమయిన వివాహం గా ఎన్నటికి పరిగణింపబడదు. అవివాహం మన తల్లిదండ్రులకు ఇష్టంలేదు ఎవరి ఇష్టం లేకుండా మనం పెళ్ళిచేసుకొని సాధించేదేమిటి. ఇలాటి వివాహాలకు సంఘంలో విలువలేదు, ఇక విలువ రాదు. ఆటువంటప్పుడు ఈ వివాహాల ఫలితంగా ఏర్పడే సంతానానికి భవిష్యత్తులేదు ఇలా ఎన్నో అనర్థాలు, అవరోధాలు ఎదుర్కోవాలి. విష పరిణామాలు....అడుగడుగు వా అవమానాలు....వీటన్నిటినీ తట్టుకోవటం కష్టం. కనుక ఈ విషమ పరిస్థితులను పరిష్కరించుకోలేనప్పుడు ఏదో తొందరపడి అజ్ఞానంలో చేసిన తప్పిదాలను సవరించుకోవటమే నిజమైన వంతులలక్షణం. అందుచేతనంటయినా ఆ "పెళ్ళిలాటి దాన్ని" రద్దు చేసుకోవాలి అదొక కలఅనో, నాటకమనో లేక ఆటఅనో భావించు. నీ మాంగల్యాన్ని కూడా తీసేశాను. కనుక నీవిక కన్యవే! కాబట్టి వేరే పెళ్ళిచేసికో! తప్పులేదు, నేను కూడా వేరే పెళ్ళి చేసుకుంటాను. నా తండ్రి నిర్ణయించిన పిల్లను ఎవరినయినా సరే చేసుకుంటున్నాను. ఇక మన కే విధమైన అనుబంధాలు, మమతలు లేవు. అయినా మానవులకు మమతలేమిటి? పశు పక్ష్యాదులుమా మనం మమతలకోసం పాకులాడటానికి? .... ఎక్కడ సుఖం ఉంటే - ఎక్కడ ఆనందము ఉంటే దేనివలన సుఖ, సౌఖ్యం తోపాలు లభిస్తాయో వాటికోసం మార్గం ఏదయినా సరే - ఆగమ్యం కోసం ప్రయాణం చెయ్యాలి మానవులు. అంతేకాని మమతలంటూ మానవులు జీవితాలను నాశనంచేసుకొనగూడదు. కాబట్టి నీసుఖంకోసం నీవు పెళ్ళిచేసుకో, తన్నులేకు ఒకసారిపెళ్ళి అయిందికగా అని సంకోచించకు, కాలే జీలో నాటకాలలో ఎన్నిసార్లు పెళ్ళి చేసుకోలేదు? ఇదీఅంతే ఇదీ ఒక నాటకము. కాకపోతే కాస్త పెద్దసీరియల్ నాటకం. సరే అంతా ప్రశాంతం వివరంగా. నేను వెళ్ళిపోతున్నాను. నా అడ్రస్ కోసం ప్రయత్నాలాడకు. అది నీకు లభించటం దుర్లభం, నాకల్పితంగులు మా ఊరు నీకు తెలియవు కాబట్టి వృథాశ్రమ పెట్టుకోకు.

ఇక నీదారి నీది, నాదారినాది.

ఇట్లు

భాస్కరం

ఉత్తరం చదివి భాస్కరం తెగింపు చూసి అసహ్యించుకున్నారు గోవింద రావు గారు.

"అమ్మా నీ బాధను అర్థంచేసుకున్నాను. నీకేం బాధపడకు. నీకు తప్పకుండా పెళ్ళిచేసి నిన్నొకదారికి తీసుకవస్తాను. నీ కష్టాలు ఇకగట్టెక్కుతాయి. గురునాథరావు కొడుకు బాబూజీకిచ్చి నీకు పెళ్ళి చేస్తాను. ఈ సంగతికి గురునాథరావు అడ్డుపెట్టినా ఇంకోఅయిదు వేలు అసమర్థనకు తెలికగావరిచ్ఛిస్తాయి. డబ్బుకోసంలేదు. నీవుభయపడనక్కర్లేదు యిప్పుడే మన మేనేజర్ దీక్షితులు గారికి గురునాథరావు వద్దకువంపి అన్ని ఏర్పాట్లుచేసికొని ముహూర్తాలు పెట్టుకు రమ్మంటాను". అన్నారు గోవిందరావుగారు.

"ఎలా నాన్నా! మళ్ళీ పెళ్ళి ఎలా చేసుకోను" అంది సౌజన్య.

"అలా అనకు సౌజన్యా! అతనే వాళ్ళాడు. కథ వుత్తరంలో నీ అనుమానానికి సమాధానం నీవు నాటకాలలోచేసిన దానివి అప్పుడు నటనా జీవితంలో ఎన్ని వివాహాలయినాయి..... అలాగే ఇది భావించే పరిస్థితి కలిగించాడు ఆ దౌర్భాగ్యుడు భాస్కరం" అన్నారు గోవిందరావుగారు కసిగా.

గోవిందరావుగారు ఎంతో నచ్చచెప్పారు. చివరకు సౌజన్యాదేవి భగవంతునిపై భారాన్నివేసి ఏది ఎట్లా జరగాలో నిర్ణయించేది భగవంతుడు.. జరగకూడనిది ఏదీ జరగనీయడు భగవంతుడు. కాబట్టి ఇది ఇట్లా జరుగవలెనని తననుదుట భగవంతుడు వ్రాసి ఉంటే అది జరుగుతూంది....లేకపోతే తప్పుతుంది. కాబట్టి దేవునిపై భారం వేసి అంగీకారాన్ని అతికష్టంమీద యిచ్చింది సౌజన్యాదేవి.

మేనేజరు దీక్షితులువెళ్ళి గురునాథ రావుగారితో మాట్లాడి ముహూర్తాలు పెట్టుకొనివచ్చారు.

అనుకున్నవేళకు పెళ్ళివారు తరలి వచ్చారు. పెద్ద పెద్ద పందిళ్లు బాజా భజంత్రీలు, తోరణాలు ఒకటేమిటి? అన్ని హంగులు సర్వ సంపూర్ణముగా, సమృద్ధిగా, సర్వాంగ సుందరంగా శోభయమానముగా చేయబడ్డాయి. సౌజన్యాదేవిని చూడముచ్చటగా పెళ్ళికూతుర్ని చేసి వివిధ ఆభరణాలను అలంకరించి మంచి పట్టుచీర ధరింపచేసి అలంకరించారు. ముత్తయిదువులు అంతా కోలాహలముగా వుంది. పాదములపారాణి ప్రస్ఫుటంగా, ఎర్రగా కనిపిస్తూ పెళ్ళికాని ఆడపిల్లలకు పెళ్ళికోసం తొందరపెడ్తున్నది. పెళ్ళికాని పిల్లలంతా ఈ ఏర్పాట్లన్ని చూసి తమ తమ పెళ్ళిళ్లకు కూడా వీటిని వూహించుకుంటూ సంబరపడిపోతున్నారు. పురోహితుడి మంత్రాలుగంగాప్రవహంలా దొర్లిపోతున్నాయి పెద్దలు పిల్లలను పందిట్లో నమ్మవద్దని హెచ్చరిస్తున్నారు. ఉష్ణంలో నిమ్మరసం పరిపోలేదని మగపెళ్ళివారు కొందరు విడిదిలో గోలచేస్తున్నారు. ఇలా ఎవరినందట్లో వాళ్ళు నిమగ్నులై యున్నారు.

వరుడు మంగళసూత్రాన్ని తీసికొని వధువు మెడలోకట్టటానికిలిచ్చున్నాడు అప్పటివరకు సౌజన్యాదేవి తలవంచుకొనేకూర్చున్నది. ఆమెకు వివాహ కార్యక్రమంలో పెద్దవుత్సాహం గోచరించలేదు. అందుకని ఆమె ఇంతవరకు వరుని కూడా చూడలేదు. వరుడు మంగళసూత్రాన్ని కట్టబోతుంటేఅనుకోకుండా వరుడ్ని చూసింది....నివ్వెరపోయింది. విడుగువడ్డంతవని అయింది. వరుడు భాస్కరం. ఆ వుమ భాస్కరమే మళ్ళా భాస్కరమే బాబూజీకాదు సాక్షాత్తు భాస్కరమే గట్టిగా తండ్రినిపిలిచింది. అప్పుడేమేనే జరుగో మాట్లాడివస్తున్న తండ్రినవ్వుకుంటూ వర్ణాలేదు. కాని "అన్నట్లు కూతురుకు పైగచేశాడు. సౌజన్యాదేవికి ఏమీ అర్థంకాలేదు. అయోమయముగా మొహంపెట్టి అగమ్యగోచరమైన అవస్థితిలో మాట్లాడకుండా కూర్చున్న ఆమె మెడలో నవ్వుకుటూ భాస్కరం సరిగ్గామహూర్తానికి మాంగల్యము కట్టేశాడు. పెద్దల అక్షతలు పడ్డాయి. జరగవలసిన కార్యక్రమము అంతా దిగ్విజయంగా జరగిపోయింది. వివాహం అయిపోయింది.

సౌజన్యాదేవి తండ్రినిపిలిచింది. గోవిందరావుగారాడు నవ్వుకుంటూ వచ్చారు.

ఆమె అడిగి "చూడున్నాన్నా.. అవ్యక్తి ప్రొఫెసర్ సిద్ధాంతి మా సంసార విచ్ఛిత్తికి కారకుడు" అందికసిగా దూరానవున్న వ్యక్తినిచూపిస్తూ....

"అమ్మాయీ! ప్రొఫెసర్ సిద్ధాంతి ఎవరోకాదు ... మన మేనేజరు దీక్షితులుగారి తమ్ముడట. అసలు అన్ని విషయాలు నాకంటాకనే తెలిశాయి సిద్ధాంతి నీ సంసారాన్ని విచ్ఛిత్తి చేయలేదు సరికేళాడు అంతే... అసలుఅన్ని విషయాలు రాత్రికి మీ ఆయనే చెప్పుకుంటాడులే!" అని అన్నారు నవ్వుకుంటూ.

ఆమె వివరాలకోసం, రాత్రికోసం ఎదురుచూసింది. ఎదురుచూసినరాత్రి రానేవచ్చింది వెన్నెలమడుగులో, మల్లె బుట్టలతో రాత్రివచ్చింది. మల్లెలు విచ్చుకున్నాయి. మనసులుండాలమల్లెలు ఎదలో మల్లెలో, మదిలో మల్లెలు ప్రసంచమంతా, ప్రకృతంతా మల్లెలే అసుందర మనోహర మధుర మంజునిశిలో శశి మెరిసిపోతున్నాడు. భాస్కరం మెల్లగా అన్నాడు సౌజన్యా... నన్ను క్షమించవూ! ... అసలు రహస్యం నీకు చెప్తా విను అన్నాడు.

ఆమె ఆసక్తిగా దగ్గరకు జరిగింది. అతడు చెప్పటం ప్రారంభించేడు. విను ప్రొఫెసర్ సిద్ధాంతి గొప్ప జ్యోతిష్కుడు. అతని జ్యోతిష్యంలో నాకు చాలా విశ్వాసం. అతని వాక్కుకు తిరుగులేదు. మనం గుళ్ళో పెళ్ళిచేసికొన్నసంగతి, చేసుకొన్న టైం చెప్పాను అతను ఎంతోపరిశీలించాడు. ఆ టైము చాలా అరిష్టమైనదట దీని వలన ఎన్నో విపత్తులు వస్తాయట. మనలో ఒకరికి ప్రాణహాని కూడా ఉంటుందట. అందువల్ల పరిష్కార మార్గము ఏమిటని అడిగాను. ఆ వివాహం పూర్తిగా రద్దయినట్లు యిద్దరు పూర్తిగా భావించి, ఆ ముహూర్త కాలంలో సౌరమండలంలో పరిభ్రమిస్తున్న గ్రహసముదాయానికి కొంత శాంతిచేసి ఆ లాటి గ్రహకూటమి ఏర్పడని ముహూర్తంలో మరల వేదోక్తంగా మంత్రసహితమైన వివాహం యథావిధిగా చేసుకొంటే ఎట్టి దుష్ఫలితాలు వుండవని చెప్పాడు. అందుకోసం ఆతత్తరం వాని మాంగల్యం తీసి ఇంత నాటకం ఆడాల్సివచ్చింది ప్రొఫెసర్ సిద్ధాంతి మేనేజరు దీక్షితులు ఇద్దరూ చాలా సహాయం చేశారు. అందుకే ఈనాటకం ఇంత నిర్భయంగా ఆడగలిగాను.

"మరి బాబూజీఅంటే.." అంది ప్రశ్నార్థకంగా...

"నన్ను ఇంట్లో బాబూజీఅంటారు" అన్నాడు భాస్కరం.

"ఇదంతా జ్యోతిశ్శాస్త్రములోమీ నమ్మకంవలన వచ్చింది"అంది సౌజన్య.

మరునాడు గోవిందరావుగారు అన్నాడు. అమ్మా వివాహం దైవ నిర్ణయం. అది మానవుని నిర్ణయ ప్రకారం జరుగుతుందని అనుకోవటం తెలివితక్కువ. మానవులు-మమతలు జన్మజన్మలనుండి అవినాభావం కలిగి పెనవేసుకొనివుంటాయి. అవి కొత్తగా ఏర్పడవు. ఈ జన్మలో ఒక మమతకాని బంధంగాని ఏర్పడిదరడంటే అది ఈనాటిది కాదన్నమాట. అది జన్మజన్మల నుండి వస్తున్నవి జన్మల నుండి వస్తూ పరిణతిచెందుతూ మానవ జన్మలో కూడా ఏర్పడుతాయి. కాబట్టే మ్యారేజ్ ఆర్ మేడ్ యిన్ హెవెన్"అన్నాడు కాబట్టి ఎంత అభివృద్ధిసాధించినా ఎన్ని మారణాయుధాలను, పెలివిజన్లను రేడియోలను, ఎక్స్‌రేలను యింకా ఎన్నో శాస్త్ర విషయాలను కనిపెట్టినా ఎవరెస్టు శిఖరాన్ని ఎన్ని సార్లు అధిరోహించినా అంతరిక్షవిహారాలను ఎన్నిటిని చేసినా "మానవులు-మమతలు" వీటికగల సంబంధాన్ని ఎవరూ సరిగ్గా నిర్వచించలేదు భగవన్నిర్మితమైన ఈ అనంతసృష్టిలో ఏది ఎలా జరగాలో అలాగే జరుగుతుంది. కాబట్టి మీ వివాహముతో భగవన్నిర్ణయ యొక్క స్వరూపము బాగా తేటతెల్లమయింది అన్నారు గోవిందరావుగారు.

అవునని పించింది సౌజన్యాదేవికి.

చంద్రుని కథ

(4వ పేజీ తరువాయి)

చంద్రుని "రేడియో కంఠధ్వని" కొన్ని ఆసక్తిదాయకమైన నిర్ణయాలకు దారి తీస్తోంది. చంద్రుని పైపొర యొక్క రసాయినిక, ఖనిజ నిర్మాణాన్ని గురించి ఒక అభిప్రాయాన్ని ఏర్పర్చుకోడానికి, వివిధరకాల శిలలలో రేడియో తరంగాలు ఏవిధంగా చొచ్చుకొనిపోతాయో తెలిపే సూత్రాలను ఉపయోగించవచ్చు. భూమిమీద వున్న కొన్ని వందల రకాల శిలలలో రేడియో తరంగాలు ఎలా చొచ్చుకొనిపోతాయో జరిపిన పరిశోధన సహాయంతో చంద్రమండలం మీది మట్టియొక్క నిర్మాణము ఎలావుందో తాత్కాలికంగా నిర్ణయించడానికి వీలవుతుంది. చంద్రమండల మీది మట్టికి "లూనైట్"అని పేరు పెట్టారు. ఆ మట్టిలో 60 శాతము సిలికన్ ఆక్సైడ్, 15-20శాతం ఎల్యూమినము ఆక్సైడ్, 20శాతం పొటాషియం, ఇనుము, మెగ్నీషియంఆక్సైడులు వున్నాయి. చంద్రునిమీద వున్న మూల పదార్థాల రేడియో ధార్మికశక్తి భూమిమీదవున్న వాటి రేడియో ధార్మిక శక్తికంటె 5-6 రెట్లు ఎక్కువఅని మేము నిర్ణయించాము. దానినిబట్టి చంద్రమండలములో అగ్ని పర్వత ప్రేలుళ్ళు ఎక్కువ తీవ్రమైనవిగా వుండివుండాలి. భూమిమీద లేనంతటి పెద్ద అగ్ని పర్వతాలు చంద్రమండలములో వుండటానికి బహుశా అదే కారణము కావచ్చు.

గత 3-4 సంవత్సరాలుగా, గోర్కీ నగరములోని అగోళ శాస్త్రజ్ఞులు చంద్రుని రేడియో ప్రసరణలను గురించి, 0.1 సెంటిమీటర్లనుంచి 70సెంటిమీటర్ల మధ్య 20రకాల రేడియోతరంగాల మీద పరీక్షిస్తున్నారు. ఇంతవరకుదాదాపు 30 వేల కొలతలు తీసుకోబడ్డాయి. రేడియో అగోళశాస్త్రం యీ పరిశోధనను ఇంకా కొనసాగిస్తుంది. చంద్రమండలముమీద అడుగుపెట్టే వారే ఈ సమస్యను అందరికంటే ముందుగా పరిష్కరింపగల అవకాశముంది. చంద్రమండలంమీదికి మనుష్యులను పంపడము నేడు సాధ్యమే.

— వి. శ్రీయిత్స్కీ.

కెనడానుండి కోయిడాలర్ల ఆహార ధాన్యాలు

1966-67 సంవత్సరంలో వస్తున్నట్లు

అధికార ప్రకటన

ఒట్టావా, ఫిబ్రవరి 19

కెనడా భారతదేశానికి ఈ సంవత్సరంలోపల డాలర్ల విలువచేసే ఆహార ధాన్యాలను ఇస్తుందని అధికారికంగా ప్రకటించబడింది. ఏప్రిల్ ఒకటవతేదీ నుండి ఈ సహాయం అందనేయటం ప్రారంభమౌతుందని కూడా ఈ ప్రకటన వివరిస్తున్నది.

1966-67వ సంవత్సరాలలో ఆహార సహాయ కార్యక్రమాలకు కెనడాలో మూడుకోట్ల డాలర్లు కేటాయించబడింది. భారతదేశానికి అదనముగా చేయవలసివచ్చిన ఆహార ధాన్యాల సరఫరా దృష్ట్యా, దాన్ని మరి కోటిన్నర డాలర్లు పెంచారు.

కెనడా ప్రధానముగా గోధుమలనే పంపుతున్నది.

1965-66వ సంవత్సరానికి కెనడా ప్రభుత్వం కేటాయించిన మూడున్నర కోట్ల డాలర్లలో భారతదేశానికి రెండున్నర కోట్ల డాలర్లు ఇవ్వబడింది.

యేరిలో బస్సుకూలి 22 మంది మృతి

దిగువ బర్మాలో ప్రమాదం

రంగూన్, ఫిబ్ర 19

దిగువ బర్మాలో పెగెసిరిం తీరంలో యేనుచోటికి సమీపాన నిన్న ఒక బస్సు ప్రమాదం సంభవించి 22 మంది మరణించారు, 25 గురు గాయపడ్డారు.

50 మంది ప్రయాణికులతో కాళోయ్ నుండి యేకు ఈ బస్సు ప్రయాణం చేస్తున్నది. యేకు19మైళ్ల దూరాన ఈ బస్సు 70 అడుగుల లోతునఉన్న యేటిలో పడ్డది. డ్రయివరు బైటికిదూకి గాయాలతో తప్పించుకోగలిగాడు.

నేడే చూడండి

సతీ సక్కుబాయి

సంగీతం: ఆదినారాయణ

తా: ఎస్. వి. రంగారావు, అంజలి, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, సూర్యకాంతం.

జగన్ టాకీస్-సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

6వ సంయుక్త వారం

ప్రతి దృశ్యమూ అద్భుతంగా ప్రత్యేకించిన ప్రేక్షకులతో నిండుచున్న శృంగార హాస్యరసాత్మక కేంద్రకోర్కెల చిత్రం.

గౌరి ప్రొడక్షన్స్.

లోగుట్టు పెరుమాళ్లకెరుక

(తెలుగు)

నిర్మాత: వై. వి. రావు

సంగీతం: కోదండపాణి

తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ హైదరాబాద్ అలంకార్ నిజాం హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

8వ వారం: మార్కండేయ-వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

14వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదరాబాద్) ప్లారడైజ్ (నిజాం హైదరాబాద్)

ప్రతిరోజు 8 ఆటలు: 1-45, 5-45, 9-30.

రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

శ్రీ కిష్ణమహాల్-నాగార్జునసాగర్

-ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

6వ సంయుక్త వారం

ఎన్. ఎస్. బి. ఫిల్మ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: జాయ్‌ముఖర్జీ, సైరాబాను, కన్హయలాల్, నిరంజన్ శర్మ, సింధు, అనిత సేన్, లీలామిశ్ర, సబితా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ

సంగీతం: నౌషాద్

రాయల్ హైదరాబాదు ఆషా హైదరాబాదు

ప్రతిరోజు 8 ఆటలు: 8-15, 6-15, 9-30

నటరాజ్- నిజాం హైదరాబాదు

ప్రతిరోజు 8 ఆటలు: 8-30, 6-30, 9-30

—ధవలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

అనుబంధం-II

(రెగ్యులేషన్ 11 (ఎ) చూడండి)

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ నాన్-బ్యాంకింగ్ కంపెనీల 1962 చట్టంలో చదువబడ కంపెనీల 1956 చట్టం, 25 సెక్షన్ ప్రకారం నేరుగా లైసెన్సుకొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దరఖాస్తు తయారు చేయబడినదని ఇందుమూలముగా తెలియజేయనైనది.

రిటేల్ మరియు రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ హైదరాబాద్‌కు చివర "లిమిటెడ్" లేక "ప్రయివేట్ లిమిటెడ్" పదమును చేర్చకుండా పరిమితమైన బాధ్యతలతో రిజిష్టర్డు కంపెనీగా రిజిస్టర్ చేయుట.

2. కంపెనీ ప్రధానోద్దేశ్యములు దిగువ పొందుపరచబడినవి.

1. రిటేల్ మరియు రేషన్ షాప్ డీలర్లు మరియు ఇతర వ్యాపారములలో మామూలులో వ్యాపార వృత్తి మరియు పరిశ్రమ మరియు ముఖ్యంగా వ్యాపారము, వృత్తి పరిశ్రమల అభివృద్ధి సంరక్షణ.
2. వృత్తి, వ్యాపారము పరిశ్రమలతో సంబంధించిన ఏ విషయంపైనైన సత్యములు మరియు ప్రజలకు అట్టిదాని రీపర్చి జరిపి సమాచారము నిల్పుయమును అందజేయుట మరియు యీ ఆవసరమునకై కరపత్రములు, పుస్తకములు, ఇతర లిఖితపూర్వకమైనవి ప్రచురించుట.

2ఎ. ప్రతిపాదితమైన అసోసియేషన్ యొక్క అసోసియేషన్ ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ కాపీని రిటేల్ మరియు రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్ 15-7-159 బేగంబజార్, హైదరాబాద్‌నందు చూడవచ్చును.

3. ఈ దరఖాస్తుకు ఎవరికయిన ఫరం, కంపెనీ, కార్పొరేషన్‌కు అభ్యంతరం వుండేయెడల అట్టి వాటిని ప్రకటన తేదీనుండి 30 రోజులలోపు డిప్యూటి సెక్రెటరీ టు గవర్నమెంట్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ అడ్రసుకు మరియు రిజిస్ట్రార్ ఆఫ్ నాన్ బేంకింగ్ కంపెనీస్ ఆం. ప్ర. హైదరాబాద్-1 కు అందజేయవలెను.

రామారావు డోకె,
ప్రెసిడెంట్,
రిటేల్ అండ్ రేషన్ షాప్ డీలర్ల అసోసియేషన్
బేగంబజార్, హైదరాబాద్.

తేది: 16-2-1966

నేడే చూడండి!

"ఆంధ్రతేజము తేరిలిన తెలుగువిద్దల వీరగాథ"

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా॥ ఎన్.టి. రామారావు, భానుమతి, కాంతారావు, అంజలి, గుమ్మడి హరనాథ్, జమున, బాలయ్య రాజనాల, వాసంతి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, ఎల్. విజయలక్ష్మి.

ప్యాలెస్ * అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 10-30, 2-15, 6-00, 9-30

మొదటి వారం అంజలి - సికింద్రాబాద్‌లో ప్రతిరోజు 4 ఆటలు

అడ్వాన్సు బుకింగ్ 2 థియేటర్లలోను ప్రదర్శన సమయాల్లో ఇవ్వబడును

లక్ష్మి పిక్చర్ ప్యాలెస్ శ్రీనరసింహ టాకీస్
వరంగల్ నిజామాబాద్ నాగార్జునసాగర్

త దు ప రి మా ర్పు:

సుందర్ టాకీస్-ఖమ్మం మెట్

(PIONEER) — ఉషా రిలీజ్



సోమవారం ఫిబ్రవరి 21

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా. 7-15 లలిత సంగీతం కె.బి.కె మోహన్ రాజు, బి వసంత 7-30 అధ్యాత్మ రామాయణ కీర్తనలు: 8-00 ఆం-వా, 8-15 సంకీర్తనం, 8-30 శంకర్ రావు: సితార్,

మ॥ 11-45 పాఠశాలకు (ఆంగ్లములో) 12-30 శాస్త్రీయ సంగీతం ప్రక్రమము, 1-00 శంకరరావు: సితార్ 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బిరళి 2-01 మరాఠీ-కోంకణి, 2-10 ఉ-వా, 2-20 శంకర్ రావు: సితార్,

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత గానగీతం: 5-50 పద్యపఠనం 6-00 ఆం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు, (ఉర్దూ) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె వా. 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు, 7-30 విజయవిపంచి. రూపకం 7-45 హైదరాబాద్ బిరళి, 8-00 విశ్వవిద్యాలయాలకు వీరరస ప్రధాన కావ్యాలు: శ్రీనాథునివలనాటివీరచరిత్ర ప్రసంగం కె. రామకోటిశాస్త్రి: పల్నాటివీరులు కళాశాలలు: వివేకవర్ధనీ కళాశాల, ఆర్. వి. వి. ఆర్, ఆర్. కళాశాల, విశ్వవిద్యాలయ స్త్రీల కళాశాల, 8-30 శ్రీదాసమీక్ష 8-45 బిరాసు సంగీతం, 8-50 టు బి ఇన్ పార్లమెంట్, 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 ఆం-వా, 9-15 ఉ.వా. 9-30 నాటిక, 10-30 ఆం-వా, 10-35 ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాదు ఎ వరె, 1-00 తె హనుమాన్ శాస్త్రి: వయొలిన్, 1-30 హైదరాబాదు ఎ వరె, 2-00 వాతావరణ మాచన 2-01 తె. హనుమాన్ శాస్త్రి: వయొలిన్,

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వరె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వరె 7-45 వాద్య గోష్ఠి: 8 00 హైదరాబాద్ ఎ వరె. 8-30 చిత్ర సంగీతం, 8-50 హైదరాబాద్ ఎ వరె. 9-15 ఫోకస్ 9-30 హైదరాబాదు ఎ వరె 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు సి

245.9 మీ (1220 కిలోసైకిళ్లు)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 లలిత సంగీతం, 7-30 సంగీత కిరణ: 7-45 కె. శ్రీనివాసులు: వీణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వరె,

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 వాద్యసంగీతం, 1-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 శాస్త్రీయుల కార్యక్రమము, 1-00 తె. శ్రీనివాసులు: వీణ 1-30 ఆం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతము పద్యపఠనము 6-00 ఆం-వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రసుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్యప్రకటనలు. విరామ సంగీతం, 7-30 హైదరాబాదు వరె, 7-45 లలిత సంగీతం: ఎ. సీత ఎ. సత్యవతి, 8-00 విశ్వవిద్యాలయాలకు, 8-30 శ్రీదాసమీక్ష, 8-40 చిత్రతరంగిణి, 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 ఆం-వా. 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం, 9-30 గోల్కొండ ముట్టడి నాటిక రచన, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, 11-00 ఆం-వా, 11-35 ప్రసారసమాప్తి.

ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యాన ఫిబ్రవరి 18 వ రవీంద్ర భారతిలో శ్రీ వేదాంతం సత్యనారాయణ బృందము "ఉషా పరిణయం" కూచిపూడి యక్షగానం ప్రదర్శించారు.

సికింద్రాబాదు, సెంట్ మేరీస్ రోడ్డులోని "సన్ రాడ్డి"కి శ్రీ దెందు రామానాయుడు, (మ్యునిసిపల్ శాఖామంత్రి) ప్రారంభోత్సవము చేశారు పక్కన శ్రీ వి. వి. రామమోహన్ రావు.

బహిరంగ ప్రకటన

పాత హైదరాబాదు రిసాలా ఆజ్జిల్లా లోగల నెం. 5-2-494, 5-2-495 గదులతో రెండు మర్గీలను, హైదరాబాద్ పీల్‌ఖానా నివాసి (శ్రీ) పూరం వెంకన్న కు మారుడు శిష్టయ్యగారు వాక్లయింట్, సికింద్రాబాద్ లైతుల్‌మల్ మేనేజింగ్ కమిటీ, (శ్రీ) హెచ్. ఎమ్. హుసేని సేట్ ప్రతినిధి ద్వారా అమ్ముటకు నిశ్చయించుకొని వాక్లయింట్లనుండి బయానా దానం తీసుకొని యున్నారు. కావున ఎవరైన పైన పేర్కొన్న ఆస్తికి అనగా గదులు, లేక మర్గీలు, లేక వాటిలో కొంత భాగమునకు ఏ విధమైన, హక్కు, భాధ్యత మొదలగు అభ్యంతరములు కలిగియుండే యెడల అట్టి వారు తమవద్దగల డాక్యుమెంటరీ సాక్ష్యాధారములతోనూ ప్రకటన తేదీనుండి వారం రోజులలోపు వ్రాతపూర్వకంగా నాకు అందజేయవలెను. లేనియెడల వాక్లయింట్లు అమ్మకం పూర్తి చేసుకొనవలెను. తరువాత ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు మరియు వాక్లయింట్లకు ఏ విధంగాను వర్తించవు.

(సం) ఎస్. ఎ. గఫూర్
బి. ఎ. బి. ఎల్.
అడ్వొకేట్
కింగ్స్‌వే, సికింద్రాబాద్.

ప్రకటన

ఇందుమూలమున శ్రీ కె. ముత్తిలింగమునకు తెల్పునదేమనగా మన యిద్దరము పరోక్షదరులమైయున్నాము. కాని నీవు పెద్దవాడివై వుండి పెద్దలు సంపాదించిన ఆస్తిలో నాకు యివ్వవలసిన భాగం కూడా యివ్వకుండా నా జీవనోపాధికి కూడా ఆటంకములు కల్పించుచూ నన్ను అనేక విధముల బాధించుచున్నావు. అయినప్పటికి కులపు పెద్దలతో చెప్పించినను నీవు వినకుండా నీ యిష్టానుసారం చేయుచున్నావు కనుక ఇక ముందు నీవు నా స్వవిషయములలో జోక్యం చేసుకొనవే యెడల నేను జరుపు చట్టబద్ధమైన చర్యలకు నీవే బాధ్యుడవగుదువు.

ఇట్లు
కె. యెల్లయ్య
శ్రీ విష్ణుటాంక్ వర్క్సు
పత్తర్‌గట్టి, హైదరాబాద్.

ఫిల్టిలైజర్ కార్పొరేషన్ ఉన్నతోద్యోగిమృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19

భారత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ చీఫ్ మెకానికల్ ఇంజనీరు శ్రీ శాంతి స్వరూప్ 17 వ తేదీ సాయంత్రము ఇక్కడ వెల్లింగ్‌డను ఆసుపత్రిలో చనిపోయారు. పాలంబిమాళయంలో మంగళవారం ఉదయం ప్రమాదానికి గురైన కారవెల్ విమానంనుండి దూకి నప్పుడు ఆయనకు బళ్ళు బాగా కాలింది.

రేషన్ దుకాణాలలో సన్న బియ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 19

కార్డులుగలవారికి సప్లయి చేసేందుకై రేషన్ దుకాణాలకు సన్న బియ్యము అందజేయబడినట్లు వేదు ప్రభుత్వ ప్రకటన వెల్వడింది ఈ సన్నం అన్నికార్డు హోల్డర్లకూ ఇస్తారు. వారము దినాల రేషన్ సన్న బియ్యం ఫిబ్రవరి ఆఖరులోపున కార్డులున్న వారంతా పొందవచ్చునని ప్రకటనలో ఉంది.

25-2-66 శుక్రవారం మ॥ 12-30 కు
గొప్ప విడుదల

పృథ్వీరాజ్: నేను నా కొడుకు నైన త్యాగం చేయుటకు సంసిద్ధము.

దారాసింగ్: నేను నా తండ్రిని, ఇంటిని, సర్వమును విడిచి వెళ్ళుటకు సంసిద్ధము.

అజాద్: నేను నా తండ్రిని చెరసాలలో చూచుటకుకూడ సంసిద్ధమే.

ఇది అంతా ఎందుకో? న్యాయము కొరకు చూడండి

సర్గం చిత్రాన్:

* ఇన్సాఫ్ *

(కొంత భాగం హైదరాబాద్‌లో తీయబడింది)

తా॥ పృథ్వీరాజ్, దారాసింగ్, ప్రదీప్ కుమార్, అజాద్, ఇందిర, సుందర్, టున్‌టున్, జానీవిస్కీ, నిరంజన్ శర్మ, కామెడి, అమర్, హెలెన్, లలితాపవార్, షేరీ.

దర్శకత్వం: రాధాకాంత్
సంగీతం: ఉషాఖన్న

అశోక్ హైదరాబాద్ | ఆషా (శాలిబండ) హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30 3-30, 6-30, 9-30

-ఇగర్ పిక్చర్స్ రిలీజ్

ప్రేక్షక మహాజనుల కోరికపై
మరోసారి విడుదల

రజతోత్సవాలు జరుపుకున్న బాబూమూవీస్ వారి
మహోజ్జ్వల చిత్రం

బలనచిత్ర రంగంలో బిరంజీవిగా నిలిచే మహోన్నతమైన చిత్రం

మాయాబజార్

స్వస్తి, సినిమందిరం, విజయవాడ, ఆయిత్రి, సుబ్బారావు

త్రిఫిలింస్ విడుదల

(రాష్ట్రపతి ప్రశంసా పత్రం పొందినది)

సంగీతం: కె. వి. మహాదేవన్.

త దు ప రి మా ర్పు

దీపక్-హైదరాబాద్ * అజంతా-సికింద్రాబాద్

బాంబే, ఢిల్లీ, కలకత్తా నగరములలో బాక్స్ ఆఫీసు చరిత్రను స్థాపించి ఇంట నగరముల ప్రేక్షకులను ఆనందపరుచుటకు వచ్చుచున్నది.

ఓరియంట్-బై-నైట్

ORIENT BY NIGHT

(సూపర్ టోటల్ స్కోప్ అండ్ ఈస్టుమన్ కలర్)

రాత్రి జీవితములో చూడరాని దృశ్యములను చూచుడు.

జంటనగరములు త్వరలో విడుదల కొరకు ఎదురుచూచు చున్నవి

థియేటర్ తేదీ కొరకు నిరీక్షించండి

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy for the Golkonda Publications Ltd at Golkonda printing press Hyderabad

కలకత్తాలో వచ్చేవారం విద్యాసంస్థల మూసివేత

బరోడాయా కాల్పుల వలన ఇరువురి మృతి

కలకత్తా, ఫిబ్రవరి 19

కలకత్తా, బర్ద్వాన్, ప్రెసిడెన్సీ డివిజనులలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలూ ఫిబ్రవరి 21 నుండి 26 వరకూ మూసివేయబడాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రయివేటువిద్యాసంస్థలు కూడా మూసివేయాల్సిందిగా ప్రభుత్వం కోరింది.

24 పరగణాల జిల్లాలోని బరాకపూర్ ఆవార ప్రదర్శకులపై పోలీసులు గత మూడుదినాలుగా కాల్పులు జరిపినందున గాయపడి ఆసుపత్రిలో మరణించినవారి సంఖ్య నేడు రెండుకు పెరిగినట్లు అధికారపూర్వకంగా తెలుపబడింది. మొత్తం కాల్పుల్లో ఏగురు గాయపడ్డారు.

పల్నాటియుద్ధం

అలనాటి భారతాన్ని జ్ఞాపికి తెలియించే పలనాటి భారతాన్ని చారిత్రకాధారసమ్మతంగా రూపొందించి గ్లామర్, థ్రిల్లర్లు, స్టంటు థ్రిల్లర్లు, మాయాగాథలు ముమ్మరిస్తున్న వాతావరణంలో గ్లామరులేని నిక్కచ్చి రాజకీయ చిత్రంగా "పల్నాటియుద్ధం" అందజేసిన అమరూపా సంస్థ కృషి అభినందనీయం ఎత్తుకుపై యెత్తులు వేసే నాగమ్మ సునీతత్వం, సార్వజనీనశాంతికోరే బ్రహ్మనాయనిశాంతి తత్వం, గతాన్ని మరచి స్వార్థానికెబ్బ తగులుతుందనిపించే సంఘటనలకే మతి కలతకెందిరాజకీయాల్లో పావులైన నలగామరాజు, నరసింహరాజుల స్వార్థపరత్వం కలయగలిపి పడియగట్టిన పల్నాటియుద్ధానికి మూలం కథాగతముదా కోడిపందాలే అయినా పేరి నెత్తురు ఉరకలువేసే ఆహంతతోదూరదృష్టిలేకుండు దూకుళ్ళు కలిగిన కారణాలని చిత్రం ప్రతి ఫ్రేములోనూ నిరూపించారు. కార్యమపూడి యుద్ధరంగంలో బ్రహ్మనాయని శేముషిని నిలువునా ప్రశ్నించి మాంచాల చేత వేయించిన ప్రశ్నలు "రాజనీతిజ్ఞులు ఆత్మ పరీక్షచేసుకోవాలి" అని పించిన మాటలు చిత్రాన్ని చరిత్రాత్మకమే కాకుండా సందేశాత్మకముకూడా చేశాయి. మాంచాలతోలి రాత్రిగదిలో ప్రవేశించి తొటన వేలునేలవ్రాస్తూనిలవడం: సహజంగా విషాద జలపాతంవంటి పేరిందేవి సహగమనదృశ్యం, అలరాజుకు పేరిందేవి నిచ్చినలగామరాజు వివాహం చేయించి నప్పుడురాజ్యపీఠంమీద అళపెట్టుకున్న నరసింహరాజు అడుగులుచల్లబోగా అవి అరచేత అంటుకొనిపోయి ఉన్న దృశ్యం వంటి కథనాలు చిత్రంలో దర్శకుడు శ్రీ జి. రామినీడు సూక్ష్మ దర్శకత్వానికి నిదర్శనాలు, అతి వ్యయ ప్రయాసలతో తీసిన ఈ "పల్నాటి యుద్ధం" ఆశించినంత థ్రిల్ ఇవ్వలేకపోయింది. సంగీతంలో విశిష్టత వినిపించలేదు. టైటిల్స్‌లో పాటు వినిపించిన ద్విపదగీతి మాత్రం ఉత్తేజకరంగా ఉంది. నాగమ్మగావద్దన్న శ్రీ కాసుమతి ఒరవులు విరుపులు విశిష్టంగా ప్రదర్శించినప్పటికీ స్క్రీన్ పేలో తగినంతగా వ్యక్తిత్వ పోషణ స్థిరీకరింపబడలేదనిపించింది. బ్రహ్మనాయుడుగా ఎన్. టి. రామారావు సిద్ధాంతవాదిగానే టించినప్పటికీమీసం మీద వేలువేసినప్పుడు కాపించే ఒకానొక తుస్కారింపు శబ్దం 'పిడుగుకూ బియ్యానికీ ఒకే మంత్రి' మన్నట్లనిపించింది. నలగామరాజుగా గుమ్మడి హుందాగా నటించారు. మాంచాలగా జమున చివరి దృశ్యాలలో పాత్రకు చక్కని న్యాయం చేకూర్చింది. అలరాజు (కాంతారావు) నరసిహరాజు (రాజనాల) పాత్రపోషణ, పానిసక్కాయి (ఎల్. విజయలక్ష్మి) తో బాల చంద్రుని (హనీబాబ్) తగులాటము మరింత ఉదాత్తంగా ఉండవలసింది మోహావిష్టుడైన బాలచంద్రుడు కర్తవ్యవిముఖుడు కావడానికి సన్నివేశ పోషణా కథాలనాన్నిఅనుమతించకపోయ లేదు. చిట్టచివరకు సిద్ధాంత బలానికి యుద్ధబలము ఓడిపోయిందనిపించి నాగమ్మశక్తి, బ్రహ్మన్నరాగోలరుదభూమిలో పాతిన పిమ్మట వాటిపై అల్లుకున్న (స్నేహ)లత లత చిగురున పూవులాలు నెలవుకొనడం అద్భుతమైన సమాప్తి బాగా ఆవిష్కృతచూపించిన నెహ్రూ, శాస్త్రి రాజకీయ శాంతి దృశ్యాలు అతిపామరంగా ఉన్నాయి. మలిదేవరాజుగా బాలయ్య, ఇతర పాత్రలు కథోచితంగా వున్నాయి. చక్కని రాజకీయ మేధస్సును ప్రదర్శిస్తూ 'నేటి ప్రేక్షకుల' అభిరుచుకు దూరమైన సామాన్య చిత్రాన్ని అనురూపావారు సమర్పించారు: దానికి తోడు థ్రిల్స్ అనుభవించవలసే సంఘటనలు (కొడాలి గోపాలరావు). పాటలు మరింతగా ఉంటే బాగుండేది. పద్యాల పొందికమాత్రం అభినందనీయమైన పంథాలో సాగింది

మొత్తానికి విమర్శించదగిన అడమేళాకు మెదడుకు మేతపెట్టగల సాహసచిత్రం "పల్నాటి యుద్ధం".

బ్రిటిష్ నౌకాశాఖ మంత్రి రాజీనామా

లండన్, ఫిబ్ర 19

బ్రిటిష్ ప్రభుత్వ రక్షణ విధానంపై తీవ్ర విమర్శ మూలముగా బ్రిటిష్ నౌకాశాఖ మంత్రి కిస్టఫర్ మేహ్యూ నేడు రాజీనామా చేశాడు.

ఆంధ్ర రిటైర్డు న్యాయమూర్తి శ్రీ రంగనాథంచెట్టి మృతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 19

ఆంధ్ర హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ ఎ. రంగనాథంచెట్టి స్వల్ప అనారోగ్యముతో ఈనేల తమ 65వ యేట మృతి చెందారు శ్రీ రంగనాథంచెట్టి సుప్రీం కోర్టు సీనియర్ అడ్వొకేట్‌గా ప్రాక్టీసు చేస్తున్నారు ఆయనకు భార్య, కుమారుడు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

అసాధారణ ప్రకటన

ఉగాదిపండుగనాడే విడుదల

మహాలక్ష్మి మూవీస్ సమర్పించు:

"భీమాంజనేయ యుద్ధం"

(తెలుగు)

తారాగణం: కాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, దండిమూడి రాజగోపాలరావు, చలం, కామినేని ఈశ్వర్, విజయశ్రీ.

దర్శకత్వం: ఎస్. డి. లాల్ (మొనగాళ్ళకు మొనగాడు ఫేం)
సంగీతం: టి. చి. రాజు

విడుదల థియేటర్లకై వేచి ఉండండి

—మూవీ కాస్ట్ ఫిల్మ్స్ రిలీజ్